Crime Mirror
QR Code
https://epaper.
crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
24-10-2024
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 350

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

# నాంపల్లి కోర్టుకు హాజరైన కెటిఆర్

తన పరువ ప్రతిష్టలకు భంగం కలిగిందని వెల్లడి

కొండా సురేఖ ఆరోపణలపై వాంఙ్మూలం

ప్రతిష్టకు భంగం కలిగించిన బండి సంజయ్

లీగల్ నోటీసులు పంపించిన కెటిఆర్



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** పరువునష్టం దావా కేసులో మాజీ మంత్రి కేటీఆర్ నాంపల్లి కోర్టులో వాంగ్మూలం ఇచ్చారు. దాదాపు 20 నిమిషాల పాటు ఆయన స్టేట్‌మెంట్‌ను న్యాయస్థానం రికార్డు చేసింది. మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలతో తన పరువు ప్రతిష్టలు దెబ్బతిన్నాయని, పబ్లిసిటీ కోసమే ఆమె ఇలాంటి వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. కేటీఆర్ వెంట సాక్షులు దాసోజు శ్రవణ్, సత్యవతి రాథోడ్, బాల్కసుమన్, మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నాంపల్లి కోర్టుకు వచ్చారు. కేటీఆర్‌తో పాటు దాసోజు శ్రవణ్ వాంగ్మూలాలు నమోదు చేసిన నాంపల్లి కోర్టు.. మిగిలిన సాక్షుల వాంగ్మూలాలను ఈనెల 30న నమోదు చేయనుంది. మంత్రి కొండా సురేఖ తన పరువు, ప్రతిష్ట దెబ్బ తీసే విధంగా మాట్లాడిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం నాంపల్లి కోర్టుకు తెలిపారు.

మిగతా 2లో



## నీ తాటాకు చప్పళ్లకు భయపడే వాళ్లం కాదు

నోటీసులకు నోటీసులతోనే సమాధానం ఇస్తున్నా

నువ్వెంత సుద్దపూసో .. ప్రజలకు తెలుసు

కెటిఆర్ నోటీసులపై బండి సంజయ్ ఘాటు సమాధానం

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** లీగల్ నోటీసులతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పంపిన లీగల్ నోటీసులపై ఆయన స్పందించారు. నన్ను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీసులు

మిగతా 2లో

## తీరం వైపు దూసుకొస్తున్న తుఫాన్

నేటి అర్ధరాత్ర తీరం దాటే ఛాన్స్

తీర ప్రాంతం వెంబడి బలమైన ఈదురుగాలులు

సముద్రంలో అలజడి..వేటకు వెళ్లొద్దని మత్స్యకారులకు సూచన

విశాఖపట్నం,అక్టోబర్ 23(ఆర్ఎన్ఎ): తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను గురువారానికి బలపడి తీవ్ర తుపాను గా

- మిగతా 2వ పేజీలో



## ఉగ్రవాదంపై పోరుకు ప్రపంచం ఏకతాటిపై నిలవాలి

ద్వంద్వ ప్రమాణాలు మంచివి కావు

పరోక్షంగా చైనాను ఉద్దేశించి మోడీ వ్యాఖ్యలు

**మాస్కో, (క్రైమ్ మిర్రర్):** :ఉగ్రవాదంపై పోరుకు యావత్ ప్రపంచం ఏకతాటిపై నిలవాలని

# వయనాడ్ ప్రజలు తన కుటుంబ సభ్యులే

వారికి సేవ చేసేందుకే ఇక్కడికి వచ్చా.. రాజకీయాల కోసం ఇక్కడి రాలేదు

వయనాడ్ ర్యాలీలో ప్రియాంక వెల్లడి

కాంగ్రెస్ అగ్రనేతల సమక్షంలో నామినేషన దాఖలు

తనలాగే చెల్లిని ఆదరించాలని రాహుల్ పిలుపు

కార్యక్రమంలో పాల్గొన్న సోనియా, ఖర్గే, రేవంత్, భట్టి



**తిరువనంతపురం, (క్రైమ్ మిర్రర్):** వయనాడ్ ప్రజలు తన కుటుంబ సభ్యులతో సమానమని కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ పేర్కొన్నారు. వయనాడ్ ఉప ఎన్నిక నేథ్యంలో ఇక్కడి నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేస్తున్న ప్రియాంక గాంధీ బుధవారం తన నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు భారీ ర్యాలీ నిర్వహించిన ప్రియాంక గాంధీ, అనంతరం జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. తన కొత్త ప్రయాణాన్ని వయనాడ్‌లో ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. తాను రాజకీయాల కోసం ఇక్కడకు రాలేదని, ప్రజల ఉజ్వల భవిష్యత్తు కోసం వయనాడ్ వచ్చినట్లు తెలిపారు. రాజకీయానికంటే ఈ దేశం ముఖ్యమన్నారు. సమానత్వం కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందన్నారు. తన సోదరుడు రాహుల్ గాంధీ దేశం మొత్తం తిరిగారని, ప్రజలను ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు, వారి సమస్యలను తెలుసు కునేందుకు దేశ వ్యాప్తంగా పర్యటించినట్లు చెప్పారు. వయనాడ్ ప్రజలకు అండగా ఉండేందకు తాను ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. ఇక్కడి ప్రజలతో కలిసి పోరాడేందుకు, వారి సమస్యల పరిష్కారానికి వయనాడ్‌కు వచ్చినట్లు తెలిపారు. వయనాడ్ ప్రజల తరపున ప్రాతినిధ్యం వహించేందుకు ఇక్కడకు వచ్చానన్నారు. రాహుల్ మాట్లాడుతూ..తనకులాగే వయనాడ్ నుంచి తన సోదరి ప్రియాంకగాంధీని ఆశీర్వదించాలన్నారు. వయనాడ్ నుంచి అధికారికంగా ఒకరు పార్లమెంట్‌కు ప్రాతినిధ్యం వహిస్తే.. మరొకరు అనధికారికంగా వయనాడ్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తామన్నారు.

- మిగతా 2వ పేజీలో



## రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

వైసిపి పాలనలో మహిళలకు భరోసా ఇచ్చాం

దిశ యాప్ అందుబాటులోకి తెచ్చాం

సహానా కుటుంబానన్ని పరామర్శించిన జగన్

- మిగతా 2వ పేజీలో

# దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

ఉచిత ఇసుక సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దు

ఇసుక అక్రమంగా విక్రయిస్తే పిడి యాక్ట్

కొరత ఉన్న ఐదు జిల్లాలో ఇసుక పాయింట్ల ఏర్పాటు

విశాఖ శారదాపీఠం భూముల కేటాయింపు రద్దు

ఆలయ కమిటీల్లో బ్రాహ్మణులు, నాయీ బ్రాహ్మణులకు చోటు

ఎపి కేబినేట్ భేటీలో కీలక నిర్ణయాలు



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇచ్చేందుకు ఎపి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నగదు చెల్లించి సిలిండర్ కొనుగోలు చేస్తే.. 48 గంటల్లో తిరిగి అకౌంట్‌లో నగదు జమయ్యేలా చూడాలని నిర్ణయించారు.

మిగతా 2లో

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఆందోళన

ప్రజాభిప్రాయ సేకరణను వ్యతిరేకిస్తూ ప్రజల నిరసన

ప్రజల ఆందోళనతో రామన్నపేటలో ఉద్రిక్తత

బిఆర్ఎస్ నేతల ముందస్తు అరెస్ట్



**రామన్నపేట, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేటలో తీవ్ర ఉద్రిక్తత నెలకొన్నది. అదానీ అంబుజా సిమెంట్ కంపెనీ ఏర్పాటుకు వ్యతిరేకంగా స్థానికులు ఆందోళనకు దిగారు.

- మిగతా 2వ పేజీలో

## ప్రజాభిప్రాయమని చెప్పి అడ్డుకుంటారా

బిఆర్ఎస్ నేతల అరెస్ట్‌పై మండిపడ్డ కెటిఆర్

కాంగ్రెస్ నియంతృత్వంగా వ్యవహరిస్తోందని విమర్శలు




## తీరం వైపు దూసుకొస్తున్న తుఫాన్

(మొదటి పేజీ తరువాయి)

మారుతుందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారి కేవీఎస్ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతానికి పారాదీప్‌కు 520 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉందన్నారు. వాతావరణ కేంద్రం అధికారులు మాట్లాడుతూ తుపాను గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాములోపు తీరం దాటే అవకాశం ఉందన్నారు. పూరీ–సాగర్ ద్వీపం మధ్య సమీపంలో తీరం దాటనుందని చెప్పారు. గంటకు 15 కిలోమీటర్ల వేగంతో తుపాను కదులుతోందని, దీని ప్రభావంతో ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలోని తీర ప్రాంతం వెంబడి బలమైన ఈదురుగాలులు వీయనున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో శుక్రవారం భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకూడదు అని హెచ్చరించారు. అన్ని పోర్టులలో రెండో నెంబర్ హెచ్చరిక జారీ చేశామని వాతావరణ కేంద్రం అధికారులు వివరించారు. తూర్పుమధ్య బంగాళాఖాతంలో బలమైన తుపానుగా మారిన 'దానా' ముంచుకొస్తోంది. తీరం దాటనున్న నేపథ్యంలో ఆందోళన కలిగిస్తోంది. ప్రభావితం కానున్న రాష్ట్రాలు ముమ్మర ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌పై పాక్షిక ప్రభావం ఉండనుండడంతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కీలక ఇవాళ (బుధవారం) ప్రకటన విడుదల చేసింది. దానా తుపాను రేపటికి వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని, గడిచిన 6 గంటల్లో గంటకు 15 కిలోమీటర్ల వేగంతో తీరం దిశగా కదిలిందని వెల్లడించింది. ఈ తుపాను గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము లోపు తీరం దాటే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది. పూరీ–సాగర్ ద్వీపం మధ్య భితార్కానికా, ధమ్రా (ఒడిశా) సమీపంలో తీరం దాటనుందని పేర్కొంది. ఈ తుపాను ప్రస్తుతానికి పారాదీప్‌కు (ఒడిశా) 520 కిలోమీటర్లు, సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్) 600 కిలోమీటర్లు, ఖేపుపరాకు (బంగ్లాదేశ్) 610 కిలోమీటర్ల దూరంలో కదులుతోందని వివరించింది.

# నాంపల్లి కోర్టుకు హాజరైన కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

తనపై నిరాధార ఆరోపణలు చేసిన మంత్రి కొండా సురేఖపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని నాంపల్లి ప్రత్యేక కోర్టును ఈ సందర్భంగా కేటీఆర్ అభ్యర్థించారు. గత 18 ఏళ్లుగా రాజకీయ జీవితంలో తాను ఉన్నానన్నారు. అయితే ఆమె.. తన మాటలతో తానను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం నాంపల్లి కోర్టులో మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలపై విచారణ జరిగింది. అందులోభాగంగా కేటీఆర్ నాంపల్లి ప్రత్యేక కోర్టుకు హాజరయ్యారు. రాజకీయ కక్ష్య సాధింపు చర్యలో భాగంగానే ఆమె ఇలాంటి వాక్యాలు చేసిందని కేటీఆర్ ఆరోపించారు. సమాజంలో తనకు మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయని.. అయితే వాటిని దిగజార్చాలానే ఆమె ఈ తరహా వాఖ్యలు చేసిందని కోర్టుకు కేటీఆర్ విన్నవించారు. ఈ కేసుకు సంబంధించిన అన్ని ఆధారాలను సమర్పించినట్లు కోర్టుకు తెలిపారు. ఆ క్రమంలో యూట్యూబ్ లింక్స్‌తోపాటు పేపర్ స్టేట్‌మెంట్స్ సైతం కోర్టుకు ఇచ్చానని ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పారు. ఈ నేపథ్యంలో చట్ట ప్రకారం మంత్రి కొండ సురేఖపై చర్యలు తీసుకోవాలని కోర్టుకు ఆయన కోరారు. కేటీఆర్ వ్యాఖ్యలపై కోర్టు స్పందించింది. మంత్రి కొండ సురేఖ ఏమి వాఖ్యలు చేసిందని కేటీఆర్‌ను ప్రశ్నించింది. దీంతో ఫిర్యాదు కాపీలో వివరాలన్నీ సమగ్రంగా ఉన్నాయని కోర్టుకు కేటీఆర్ తరఫు న్యాయవాది తెలిపారు. దీంతో వాటినే ప్రామాణికంగా తీసుకోవాలా? లేకుంటే స్టేట్మెంట్ ఇస్తారా? అని కోర్టు మళ్లీ ప్రశ్నించింది. ఆ వెంటనే మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ.. మంత్రి కొండ సురేఖ చేసిన వ్యాఖ్యలు చాలా అసహ్యంగా ఉన్నాయన్నారు. ఆ వివరాలు చెప్పమంటే చెప్తానని కోర్టుకు కేటీఆర్ తెలిపారు. హీరో నాగ చైతన్య, హీరోయిన్ సమంతా విడాకుల అంశంలో తెలంగాణ మంత్రి కొండా సురేఖ తనపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్.. ఆమెపై చర్యలు తీసుకోవాలంటూ నాంపల్లి ప్రత్యేక కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసులో విచారణకు మాజీ మంత్రి కేటీఆర్ బుధవారం నాంపల్లి కోర్టుకు హాజరయ్యారు. అయితే ఈ కేసులో మంత్రి కొండా సురేఖపై కేటీఆర్ రూ. 100 కోట్ల పరువు నష్టం దావా వేసిన సంగతి తెలిసిందే. నాగ చైతన్య, సమంత విడాకులకు కారణం కేటీఆర్ అంటూ మంత్రి కొండా సురేఖ తీవ్ర వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా.. కేటీఆర్ వల్ల చాలా మంది హీరోయిన్లు.. త్వరగా పెళ్లి చేసుకుని జీవితంలో స్థిరపడిపోయారన్నారు. కొండ సురేఖ చేసిన ఈ వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. దీంతో టాలీవుడ్ ప్రముఖులు సైతం స్పందించారు. కొండా సురేఖ వ్యాఖ్యలను ఖండించారు. ఇక టాలీవుడ్ హీరో అక్కినేని నాగార్జున సైతం మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలపై నాంపల్లి ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. మరోవైపు తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుంటున్నట్లు మంత్రి కొండ సురేఖ మీడియా ముందు ప్రకటించిన సంగతి తెలిసిందే.

## నీ తాటాకు చప్పళ్లకు భయపడే వాళ్లం కాదు

(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోంది. తాటాకు చప్పుళ్లకు భయపడేది లేదు. నాపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే. అందుకు బదులుగానే నేను మాట్లాడాను. ఆయన బాగోతం ప్రజలకు తెలుసు. ఫోన్ ట్యాపింగ్, డ్రగ్స్ కేసు వ్యవహారంలో ఏం జరిగిందో, ఆ కేసులను ఏ విధంగా నీరుగార్చారో తెలుసు. ఇప్పటి వరకు మాటకు మాటతోనే బదులిచ్చాను. లీగల్ నోటీసులకు నోటీసులతోనే బదులిస్తా. మేం చట్టాన్ని, న్యాయాన్ని గౌరవించే వ్యక్తులం. చట్టం, న్యాయం ప్రకారం ముందుకు వెళ్తాం అని అని బండి సంజయ్ పేర్కొన్నారు. తన పరువుకు నష్టం కలిగించేలా వ్యాఖ్యలు చేశారంటూ కేంద్రమంత్రి బండిసంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీసు పంపిన విషయం తెలిసిందే. తాజాగా కేటీఆర్ లీగల్ నోటీసుపై కేంద్రమంతి ఘాటైన జవాబిచ్చారు. తాటాకు చప్పళ్లకు భయపడేది లేదు. రాజకీయంగా ఎదుర్కోలేక నోటీసులా.. విమర్శలకు నోటీసులే సమాధానమా.. అయితే నీకు నోటీసులు పంపుతా... కాచుకో. నువ్వు సుద్దపూస అనుకుంటున్నవా.. నన్ను అవమానిస్తూ మాట్లాడితేనే బదులిచ్చిన. మాటకు మాట... నోటీసుకు నోటీసుతోనే జవాబిస్తా అంటూ ఘాటుగా సమాధానం ఇచ్చారు. మాజీ మంత్రి కేటీఆర్ తనకు లీగల్ నోటీసు పంపినట్లు మీడియాలో చూసినట్లు తెలిపారు. లీగల్ నోటీసుతో భయపెట్టాలని చూస్తే ఇక్కడ భయపడే వారెవరూ లేరన్నారు. తనను రాజకీయంగా ఎదుర్కొనే దమ్ములేక లీగల్ నోటీస్ ఇవ్వడం చూస్తుంటే జాలేస్తోందని... స్పష్టం చేశారు. తనపై తొలుత వ్యక్తిగత ఆరోపణలు చేసి అవమానించింది కేటీఆరే అని చెప్పుకొచ్చారు. అందుకు బదులుగానే మాట్లాడినట్లు తెలిపారు.కేంద్రమంత్రి బండి సంజయ్‌కు మాజీ మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు ఇచ్చారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని .. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. అక్టోబర్ 19న బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. తనపై తప్పుడు ఆరోపణలు చేశారని కేటీఆర్ తన నోటీసుల్లో పేర్కొన్నారు. తాను డ్రగ్స్ తీసుకుంటానని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డానని నిరాధారణ ఆరోపణలు చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తన తండ్రి కేసీఆర్ పేరును కూడా కేంద్రమంత్రి ప్రస్తావరించారని నోటీసుల్లో పేర్కొన్నారు.

## అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటుపై ఆందోళన

(మొదటి పేజీ తరువాయి)

సిమెంటు ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణను ప్రజలు అడ్డుకున్నారు. పోలీసుల నిర్బంధాలను దాడుకు ప్లకార్డులు, నల్లజెండాలతో నిరసనకు దిగారు. పర్యావరణవేత్తల పేరుతో అంబుజాకు అనుకూలంగా మాట్లాడేందుకు ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారిని తరిమికొట్టారు. పరిశ్రమ పేరుతో తమ బతుకులను బుగ్గి చేస్తే సహించేది లేదని హెచ్చరిక చేశారు. కంపెనీ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లోనూ ఒపుకునేది లేదని తేల్చిచెబుతున్నారు. కాగా, కంపెనీని ఏర్పాటును బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నది. ఎట్టిపరిస్థితలో పరిశ్రమ నిర్మాణాన్ని అడ్డుకుంటామని ప్రకటించింది. ఈ నేపథ్యంలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులను పోలీసులు ఎక్కడికక్కడ అరెస్టు చేస్తున్నారు. నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డిని హౌస్ అరెస్టు చేశారు.

# వయనాడ్ ప్రజలు తన కుటుంబ సభ్యులే



(మొదటి పేజీ తరువాయి)

ఇక్కడి ప్రజల కోసం తాను ఎప్పటికీ పోరాడుతూనే ఉంటానన్నారు. తన తల్లి ఇక్కడ ఉన్నారని, తండ్రి చనిపోయిన తర్వాత తన సోదరి ప్రియాంక గాంధీ అమ్మను చూసుకుంటున్నార్నారు. ప్రియాంక 17 ఏళ్ల వయసులో తండ్రిని కోల్పో యిందని, అయినప్పటికీ తమ తల్లికి తోడుగా నిలిచిందని రాహుల్ తెలిపారు. ప్రియాంకగాంధీ కుటుంబం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమన్నారు. వయనాడ్ ప్రజలే ప్రియాంక కుటుంబమన్నారు. ఆ కుటుంబం కోసం ఎలాంటి త్యాగానికైనా సిద్ధమన్నారు. వయనాడ్ ప్రజలకు తన సోదరిని అప్పగిస్తున్నానని, ప్రియాంక గాంధీని ఇక్కడి ప్రజలే రక్షించుకోవాలన్నారు. అనధికార ఎంపీగా తాను కూడా తరచూ వయనాడ్‌కు వస్తుంటానని రాహుల్ గాంధీ తెలిపారు. వయనాడ్ సభలో సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గేతో పాటు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు కాంగ్రెస్ సీనియర్ నేతలు పాల్గొన్నారు. వయనాడ్ ఎంపీగా కాంగ్రెస్ నుంచి ప్రియాంక గాంధీ పోటీ చేస్తుండగా.. లెఫ్ట్ డెమోక్రటిక్ ఫ్రంట్ (ఎల్‌డిఎఫ్) నుంచి సీపీఐకి చెందిన సత్యన్ మొకేరి, బీజేపీ నుంచి నవ్య హరిదాస్ పోటీచేస్తున్నారు. బీజేపీ అభ్యర్థి నవ్య హరిదాస్ తన రాజకీయ అనుభవం ఆధారంగా ప్రియాంక గాంధీకి సవాలు విసిరారు. సింగపూర్, నెదర్లాండ్స్‌లో పనిచేసిన నవ్య కోజికోడ్ కౌన్సిలర్‌గా ఉన్నారు. కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి బరిలోకి దిగుతున్న ప్రియాంక గాంధీ నామినేషన్ దాఖలు చేయడానికి ముందు వయనాడ్‌లో భారీ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ దాఖలు కార్యక్రమంలో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియాగాంధీ, మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో పాటు ఇతర సీనియర్ నేతలు పాల్గొనగా.. ర్యాలీలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. భారీ సంఖ్యలో హాజరైన కాంగ్రెస్ కార్యకర్తలకు, అభిమానులకు అభివాదం చేసుకుంటూ ప్రియాంక, రాహుల్ ముందుకుసాగారు. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల సీఎంలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ర్యాలీలో రాహుల్, ప్రియాంక ఉత్సాహంగా కనిపించారు. మధ్యలో కాంగ్రెస్ శ్రేణులకు రాహుల్ ఫ్లయింగ్ కిస్ ఇచ్చారు. అలాగే రాహుల్, ప్రియాంక తన ర్యాలీ దృశ్యాలను స్వయంగా ఫోన్‌లో చిత్రీకరించారు. ర్యాలీకి ముందు పార్టీ నాయకుల సమక్షంలో ప్రియాంక గాంధీ నామినేషన్ పత్రాలపై సంతకాలు చేశారు. ర్యాలీ తర్వాత పార్టీ కార్యకర్తలు, అభిమానుల ను ఉద్దేశించి ప్రియాంక గాంధీ ప్రసంగించారు. వయనాడ్ ప్రజలకు సేవ చేసేందుకు తాను ఇక్కడి నుంచి పోటీచేస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేస్తున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పోటీచేస్తారని ప్రచారం జరిగినా ఆమె పోటీకి దూరంగా ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల తరపున ప్రచారం మాత్రమే నిర్వహించారు. వయనాడ్ లోక్‌సభ స్థానానికి ఉప ఎన్నిక నేపథ్యంలో ఆమె ఇక్కడి నుంచి పోటీచేస్తున్నారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్, రాయబరేలీ స్థానాల నుంచి పోటీచేయగా.. రెండు చోట్ల విజయం సాధించారు. దీంతో వయనాడ్ స్థానానికి ఆయన రాజీనామా చేశారు. దీంతో వయనాడ్ ఉప ఎన్నికకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసింది. నవంబర్13న ఇక్కడ పోలింగ్ జరగనుంది. 2019 లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆమె క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చారు. అప్పటి నుంచి ప్రియాంక గాంధీ పార్టీ ప్రధాన కార్యదర్శి బాధ్యతలు

నిర్వర్తిస్తున్నారు. ప్రియాంక గాంధీ ఎంపీగా గెలిస్తే సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక కలిసి పార్లమెంటులో అడుగుపెట్టడం ఇదే మొదటిసారి అవుతుంది.


## రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి

గుంటూరు,అక్టోబర్ 23(ఆర్ఎన్ఎ):ప్రేమోన్మాది చేతిలో దాడికి గురై ప్రాణాలు కోల్పోయిన సహాన కుటుంబసభ్యులకు మాజీ సీఎం వైఎస్ జగన్ పరామర్శించారు. బుధవారం ఉదయం తాడేపల్లి నుంచి గుంటూరు జీజీహెచ్‌కు వెళ్లిన జగన్.. ముందుగా మార్చురీలో సహాన మృతదేహాన్ని పరిశీలించారు. అనంతరం సహాన కుటుంబ కుటుంబసభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ దిగజారిపోయిందన్నారు. ఒక దళిత చెల్లి బలై పోయిందని విమర్శించారు. వైసీపీ పాలనలో మహిళలకు భరోసా ఇచ్చామని.. దిశ యాప్ అందుబాటులోకి తెచ్చామని చెప్పుకొచ్చారు. ఎస్ఓఎస్ బటన్ నొక్కిన వెంటనే పోలీసులను పంపించే వాళ్ళమన్నారు. చేసిన వాడు మన వాడైతే ఏం చేసినా పర్వాలేదు అన్న సంకేతాలు పంపుతున్నారని విమర్శించారు. గుంటూరులో దయనీయమైన ఘటన జరిగిందని... ప్రభుత్వం ఏ విధంగా స్పందించిందో చూశామన్నారు. సీఎం చంద్రబాబుతో నిందితుడు దిగిన ఫోటోలు ఉన్నాయన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం ధర్మం పాటించాలన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన తర్వాత బాధితురాలిని ఆసుపత్రిలో చేర్చారని.. ప్రభుత్వం నుంచి ఎవరూ ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేవలం టీడీపీకి చెందిన యువకుడు కావడంతోనే ప్రభుత్వం స్పందించ లేదని విమర్శించారు. రెడ్ బుక్ పాలనలో పోలీసులు నిమగ్నమయ్యారని వ్యాఖ్యలు చేశారు. అత్యాచారాలను అరికట్టలేకపోయారన్నారు. చంద్రబాబు పాలనలోకి వచ్చిన మూడు నెలల్లో 77 మందిపై అత్యాచారాలు జరిగాయని.. ఏడు మంది హత్యకు గురయ్యారని తెలిపారు. ప్రభుత్వం ఏమైనా పట్టించుకుంటుందా అంటూ మండిపడ్డారు. రెడ్ బుక్ పాలనలో ఏమైనా చేయండి వెనకేసుకొస్తామని చంద్రబాబు అంటున్నారన్నారు. ఫోక్సో కోర్టులు, మహిళా కోర్టులు ఏర్పాటు చేశామని.. దిశ వాహనాలను ఇచ్చామని వెల్లడించారు. పథకాలన్నీ ఎత్తి వేశారని.. మహిళలను మోసం చేశారని మండిపడ్డారు. మహిళలు బ్రతకడానికి ఇబ్బంది పడే స్థితికి తీసుకొచ్చారని అన్నారు. తాము వచ్చిన తర్వాత ఏరి ఏరి నిందితులను పట్టుకుని జైలులో పెట్టిస్తామని స్పష్టం చేశారు. తప్పు జరిగిందని ఒప్పుకొని దర్యాప్తు చేయాలన్నారు. ప్రభుత్వం రాజకీయం చేస్తోందని జగన్ విమర్శించారు.

## దీపావళి నుంచి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు

(మొదటి పేజీ తరువాయి)

ఒకేసారి మూడు సిలిండర్లు తీసుకోకుండా ప్రతి నాలుగు నెలలకు ఒక సిలిండర్ ఇవ్వాలని నిర్ణయించారు. ఈ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై ఏడాదికి రూ.2700 కోట్ల భారం పడుతుందని మంత్రివర్గంలో చర్చ జరిగింది. ఉచిత ఇసుక విధానంలో సీనరేజ్, జీఎస్టీ ఛార్జీల రద్దుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. సీనరేజ్ ఛార్జీల రద్దు వల్లే ప్రభుత్వంపై రూ.264 కోట్ల భారమని అంచనా వేశారు. ఉచిత ఇసుక లక్ష్యం నెరవేర్చేందుకు నష్టం భరిద్దామని సీఎం చంద్రబాబు చెప్పినట్టు సమాచారం. పట్టా భూముల్లో ఎవరి ఇసుక వారు తీసుకునేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఉచిత ఇసుక సరిగా అమలయ్యేలా చూడాలని మంత్రులు, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రులకు సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఇసుక లేని జిల్లాల్లో మినరల్ డీలర్లను పెట్టి ధరల నియంత్రణ చేపట్టాలని నిర్ణయించారు. ఇసుక విధానాన్ని అతిక్రమిస్తే ... పిడి యాక్ట్ పెట్టాలని కూడా ఆదేశించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన బుధవారం కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగ కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మంత్రులు పార్థసారధి, అనిత, నాదెండ్ల మనోహర్, కొల్లు రవీంద్ర వివరించారు. కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఇసుక సీనరేజ్, జీఎస్టీ ఛార్జీలు రద్దుకు కేబినెట్ ఆమోదం తెలిపిందని అన్నారు. పూర్తిగా ఉచితంగా ఇసుకను అందజేస్తున్నామని తెలిపారు. ఉచిత ఇసుకతో వ్యాపారం చేసే వారిపై చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ఉచిత ఇసుకను అక్రమంగా రవాణా చేసినా, విక్రయించిన వారిపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేస్తామని తెలిపారు. ఇసుక కొరత ఉన్న ఐదు జిల్లాలో ప్రత్యామ్నయ్య పాయింట్లు ఏర్పాట్లు చేయనున్నా మని వివరించారు. ఉచిత ఇసుకను ఇతర సరిహద్దు రాష్ట్రాలకు తరలించకుండా చెక్‌పోస్టులను బలోపేతం చేస్తామని, నిరంతరం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవోలన్నింటినీ ఈ పోర్టల్ గెజిట్‌లో పొందుపరిచేందుకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు.



## ఉగ్రవాదంపై పోరుకు ప్రపంచం ఏకతాటిపై నిలవాలి

(మొదటి పేజీ తరువాయి)

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చారు. దీనిపై ద్వంద్వ ప్రమాణాలకు తావీయరాదని పరోక్షంగా చైనా తీరును ఎండగట్టారు. కజాన్‌లో జరుగుతున్న 16వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో మోదీ మాట్లాడుతూ, ఉగ్రవాదం అనే తీవ్ర సమస్యను కలిసికట్టుగానే ఎదుర్కోవలసి ఉంటుందన్నారు. ఇలాంటి అంశాల్లో ద్వంద్వ ప్రమాణాలు సరికాదన్నారు. ఉగ్రవాదం, ఉగ్రవాదులకు నిధుల సరఫరా అనేవి చాలా తీవ్రమైన సమస్యలు. వీటిని చాలా సమర్థవంతంగా ఎదుర్కోవాలి. ఇందుకు అంతా కలిసికట్టుగా పనిచేయాలి' అని మోదీ సూచించారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర నేరుగా ఏ దేశం పేరును ప్రస్తావించకపోయినప్పటికీ ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తున్న పాకిస్థాన్‌కు చైనా ఆర్థిక సహాయాన్ని ఎండగట్టారు. ప్రపంచ శాంతికి విఘాతం కలిగించే రాడికలైజేషన్‌పై అప్రమత్తంగా ఉండాలన్నారు. యువతను అతివాదులుగా మారేందుకు ప్రేరేపించడాన్ని సమష్టిగా ప్రపంచదేశాలు అడ్డుకోవాలని అన్నారు. అంతర్జాతీయ తీవ్రవాదంపై యూఎన్ కాంప్రహెన్సివ్ కన్వెన్షన్‌లో ప్రస్తావించిన పెండింగ్ అంశాలపై కూడా అంతా కలిసికట్టుగా పనిచేయాలని సభ్యదేశాలకు మోదీ పిలుపునిచ్చారు. సైబర్ సెక్యూరిటీ అనేది కీలకమని, సైబర్ సెక్యూరిటీ, సేఫ్, సెక్యూర్ ఏఐపై అంతర్జాతీయ రెగ్యులేషన్లపై సభ్యదేశాలు కలిసకట్టుగా పనిచేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోదీ అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి, డబ్ల్యూటీఓ వంటి గ్లోబల్ సంస్థల్లో కూడా ఎప్పటికప్పుడు సంస్కరణలు తెచ్చేందుకు ముందుకు రావాలని సూచించారు. చర్చలు, దౌత్యానికి భారత్ బాసటగా నిలుస్తుందని, యుద్ధానికి కాదని ప్రధాని మరోసారి స్పష్టం చేశారు. ద్రవ్యోల్బణాన్ని నియంత్రించడం, ఆహారం, నీరు, ఇంధనం, ఆరోగ్యం వంటి అంశాలు అన్ని దేశాలకు ప్రాధాన్యతాంశాలని అన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న సీతక్క

### పండితుల వేదాశీర్వచనం

**తిరుమల, (క్రైమ్ మిర్రర్):** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని మంత్రి సీతక్క దర్శించుకున్నారు. బుధవారం ఉదయం వీఐపీ బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆమెతో పాటు వరంగ్ మేయర్ గుండు సుధారాణి కూడా ఉన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో ఆలయ పండితులు మంత్రి సీతక్కు వేదాశీర్వచనం అందించగా, అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పని ఒత్తిడి వల్ల మొక్కులు చెల్లించుకోవడం ఆలస్యమైందని చెప్పారు. వయనాడ్‌లో ప్రియాంక గాంధీ గెలవాలని కోరుకున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. కాగా, తిరుమలలో తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిధులపై టీటీడీ అధికారులు చిన్నచూపు చూస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంటక్ ఆరోపించారు. సోమవారం ఇరువురు నేతలు కలిసి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. అయితే తిరుమలలో తమకు సరైన గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఏపీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు భద్రాచలం, యాదాద్రి ఆలయానికి వచ్చినప్పుడు వారికి ప్రొటోకాల్ అమలవుతోందన్నారు. కానీ తెలంగాణ ఎమ్మెల్యేలపై తిరుమలలో ఎందుకు చిన్నచూపు అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు చేస్తే కనీసం గదులు కూడా ఇవ్వరా అని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రశ్నించారు. ఏపీ సీఎం చంద్రబాబు మాత్రం తనకు తెలుగు రాష్ట్రాలు రెండు కళ్లలాంటివని చెబుతారు, కానీ తిరుమలలో తెలంగాణ నేతల పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. టీడీపీ, వైసీపీ నేతలు తెలంగాణలో వ్యాపారాలు చేసుకోవచ్చా, ఏపీ ఎమ్మెల్యేలను రానివ్వకుండా మేం కూడా అడ్డుకోవాలా అన్నారు.

# కాళేశ్వరంపై కొనసాగిన విచారణ

## డ్యామ్ సేఫ్టీపై కమిషన్ ప్రశ్నల వర్షం

## కమిషన్ ముందుకు ఈఎన్‌సీ నాగేందర్

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** కాళేశ్వరం కమిషన్ బహిరంగ విచారణ కొనసాగుతోంది. బుధవారం కాళేశ్వరం కమిషన్ విచారణకు ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ ఈఎన్‌సీ నాగేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నాగేందర్‌పై కాళేశ్వరం కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించింది. దాదాపు మూడు గంటల పాటు 130కి పైగా ప్రశ్నలు వేసినట్లు తెలుస్తోంది. మేడిగడ్డ బ్యారేజీ పూర్తి అయినట్లు ఇచ్చిన సర్టిఫికెట్‌లో నిబంధనలు పాటించలేదని నాగేందర్ తెలిపారు. రామగుండం ఈఎన్‌సీ చేతిలోనే మూడు బ్యారేజీలు నడిచినట్లు కమిషన్ ముందు చెప్పారు. మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లే బ్యారేజీలలో లీకేజీలు జరిగాయా అని.. గేట్స్ ఆపరేషన్ ఎవరి ఆధ్వర్యంలో జరుగుతాయి? నీళ్లను ఎవరు స్టోరేజ్ చేయమన్నారని కమిషన్ ప్రశ్నించింది. అలాగే వరదల సమయంలో గేట్లు ఓపెన్ చేయకూడదని ఎవరు ఆదేశించారని నాగేందర్‌ను క్వశ్చన్ చేసింది. పరిమితికి మించి మ్యారేజీలలో నీళ్లను స్టోర్ చేయమని ఎవరు ఆదేశించారని కమిషన్ అడిగింది. మెయింటెనెన్స్ అండ్ ఆపరేషన్ డిపార్ట్‌మెంట్ మాన్యువల్ ప్రిపేర్ చేసిందా అంటూ ఈఎన్‌సీ నాగేందర్‌ను కాళేశ్వరం కమిషన్ ప్రశ్నించింది. రామగుండం ఈఎన్‌సీ నిబంధనలు పాటించలేదని కమిషన్ ముందు ఈఎన్‌సీ నాగేందర్ చెప్పినట్లు తెలుస్తోంది. రామగుండం ఈఎన్‌సీ స్టేట్ అండ్ సెంట్రల్ డ్యామ్ సేఫ్టీ నిబంధనలు పాటించలేదన్నట్లుగా కమిషన్ ముందు చెప్పారు. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ సరిగ్గా లేకపోవడం వల్లనే మూడు బ్యారేజీలు డ్యామేజ్ అయ్యాయా అని కమిషన్ ప్రశ్నించగా.. 2021 జనవరి వరకు ఆపరేషన్ సైన్ మెయింటెనెన్స్ కోసం ప్రత్యేకమైన సిబ్బంది లేరని కమిషన్ ముందు నాగేందర్ తెలిపారు. 2021 జనవరిలో ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ టీం ఫామ్ అయిన తర్వాత రామగుండం ఈఎన్‌సీకి రిపోర్టు ఇచ్చామని తెలిపారు. ఆపరేషన్ అండ్ మైంటెనెన్స్ ఇచ్చిన రిపోర్ట్స్ పై ఎలాంటి యాక్షన్ రామగుండం ఈఎన్‌సీ తీసుకోలేదన్నారు. ఓ అండ్ ఎం ఇన్స్పెక్షన్ రిపోర్టును కమిషన్‌కు ఈఎన్‌సీ నాగేందర్ సబ్మిట్ చేశారు. సీడబ్ల్యూసీ మాన్యువల్ నిబంధనలు ఫాలో చేశారని కమిషన్ అడిగిన ప్రశ్నలకు ఫాలో చేయలేదని నాగేందర్ సమాధానం ఇచ్చారు. డ్యామ్ సేఫ్టీ నిబంధనలు పాటించారని అధికారులను కాళేశ్వరం కమిషన్ అడిగింది. నిర్మాణ సంస్థలు అగ్రిమెంట్ ఆపరేషన్స్ ప్రోటోకాల్ డ్యామ్ సేఫ్టీ ఆక్ట్ ఫాలో అయ్యారా అన్న ప్రశ్నకు కాలేదని నాగేందర్ సమాధానం చెప్పారు. వెథర్స్ షెడ్యూల్ ఫాలో అయ్యారా అని ప్రశ్నించగా.. దానికి కూడా కాలేదనే ఈఎన్సీ సమాధానం చేశారు. మూడు బ్యారేజీలలో నీళ్లను నిల్వ చేశారా అని కమిషన్ ప్రశ్నించగా.. 2019 నుంచి మూడు బ్యారేజీలలో పరిమితి నీళ్లను నిలువ చేసినట్లు కమిషన్ ముందు నాగేందర్ వెల్లడించారు. ప్రమాదం జరిగే ముందు ఓ అండ్ ఎం పరిశీలన చేశారా అని.. బ్యారేజీలలో నీళ్లను నిలువ చేయాలని ఎవరు? ఆదేశించారంటూ కమిషన్ అడిగిన క్వశ్చన్‌కు... రామగుండం ఈఎన్సీకి మౌకిక ఆదేశాలు ఉన్నాయి అన్నట్లుగా కమిషన్ ముందు ఈఎన్‌సీ నాగేందర్ చెప్పుకొచ్చారు.

## ప్రజాభిప్రాయ సేకరణ ఓ ప్రహసనం

### బిఆర్ఎస్ నేత ముందస్తు అరెస్ట్ దారుణం

### మండిపడ్డ మాజీమంత్రి జగదీశ్ రెడ్డి



**యాదాద్రి భువనగిరి, (క్రైమ్ మిర్రర్):** రామన్నపేటల నిర్మించ తల పెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తున్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, రవీందర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించి నేడు జరుగుతున్న ప్రజాభిప్రాయ సేకరణ ఒక ప్రహసనం అన్నారు. ప్రజల మధ్య జరపకుండా ఎక్కడో మారుమూలలలో దొంగ చాటుగా రాసుకోడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మా అభిప్రాయాలు చెప్పడానికి వెళ్తున్న ప్రజా ప్రతినిధులను అడ్డగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలను, ప్రజాసంఘాల నాయకులను, ప్రజా ప్రతినిధులను, పార్టీల నాయకులను అరెస్ట్ చేసి ఏ ప్రజల అభిప్రాయాలు తీసుకుంటారని ప్రశ్నించారు. నల్లగొండ, యాదాద్రి, రాచకొండ కమిషనరేట్ పోలీస్ అధికారులు, జిల్లా కలెక్టర్లు ఈ నిర్భందాలకు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. కోదండరాం, హరగోపాల్ ఇప్పుడైనా గొంతులు విప్పుతారా? అని నిలదీశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రజలందరూ వాళ్ల అభిప్రాయాన్ని స్వేచ్ఛగా చెప్పే వాతావరణం కల్పించి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని డిమాండ్ చేశారు. నిర్భందించిన ప్రజా ప్రతినిధులను వెంటనే విడుదల చేయాలన్నారు.

## ప్రజాభిప్రాయమని చెప్పి అడ్డుకుంటారా

### బిఆర్ఎస్ నేతల అరెస్ట్‌పై మండిపడ్డ కెటిఆర్

### కాంగ్రెస్ నియంతృత్వంగా వ్యవహరిస్తోందని విమర్శలు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** రామన్నపేటలో దొంగచాటుగా నిర్మించ తలపెట్టిన అదానీ–అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపై నిర్వహిస్తున్న పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు బీఆర్ఎస్ నేతలు వెళ్లకుండా ఎక్కడికక్కడ అడ్డుకోవడం, హౌజ్ అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య అని పార్టీ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డిని హౌస్ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్యలు ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం నియంతృత్వం కాక మరేంటని ప్రశ్నించారు. వీరితోపాటు ప్రజాసంఘాల ప్రతినిధులు, పర్యావరణవేత్తలను ముందస్తు అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురిచేయడం రేవంత్ సర్కారు అణచివేత విధానాలకు నిదర్శనమని చెప్పారు. ఇంతటి నిర్బంధ పరిస్థితులను సృష్టించి నిర్వహించే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు విలువ ఉండదన్నారు. ఇది ముమ్మాటికీ అదానీ ఆదేశాలతో ముఖ్యమంత్రి రేవంత్ సాగిస్తున్న అరాచక పర్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమంగా నిర్బంధించిన బీఆర్ఎస్ నాయకులతోపాటు ప్రజాసంఘాల నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ సర్కారుకు దుమ్ముంటే ఎలాంటి నిర్బంధాలు లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ జరపాలన్నారు. అప్పుడే గుండెపగిలిన రైతుల ఆవేదన, చుట్టుపక్కల ప్రజల ఆక్రందన ఏ స్థాయిలో ఉందో తెలుస్తుందని చెప్పారు. నియంతృత్వ విధానాలతో ప్రజాభిప్రాయ సేకరణను మమ అనిపించి అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో ముందుకెళ్లే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ సర్కారుకు ప్రజలే మరణశాసనం రాస్తారని తెలిపారు.

## నాంపల్లి కోర్టులో నాగార్జున పరువు నష్టం కేసు

### అడ్వకేట్ ద్వారా రిప్లై దాఖలు చేసిన కొండా సురేఖ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** మంత్రి కొండా సురేఖపై ప్రముఖ సినీనటుడు నాగార్జున వేసిన పరువునష్టం దావాపై నాంపల్లి స్పెషల్ కోర్టులో విచారణ జరిగింది. మంత్రి కొండా సురేఖ తరపున అడ్వకేట్ గుర్మీత్ సింగ్ రిప్లై ఫైల్ చేశారు. తదుపరి విచారణను న్యాయస్థానం అక్టోబర్ 30కి వాయిదా వేసింది. సినీ నటుడు అక్కినేని నాగార్జున కుటుంబాన్ని, వ్యక్తిగత విషయాలను ప్రస్తావిస్తూ ఇటీవల మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఈక్రమంలో నాగార్జున ఆమెపై పరువు నష్టం దావా వేశారు. తమ కుటుంబ గౌరవాన్ని, ప్రతిష్ఠ దెబ్బతీసేలా సురేఖ వ్యాఖ్యలు చేశారంటూ నాంపల్లి న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నాగార్జున కేసుతో మంత్రి కొండా సురేఖకు నాంపల్లి స్పెషల్ కోర్టు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. హీరో నాగార్జున వేసిన క్రిమినల్, పరువునష్టం దావా కేసులో వివరణ ఇవ్వాలంటూ ఆదేశాలు జారీ చేసింది. అక్కినేని నాగ చైతన్య, సమంత విడిపోవడానికి కేటీఆర్ కారణమంటూ కొండా సురేఖ చేసిన కామెంట్స్‌పై నాగార్జున కోర్టును ఆశ్రయించారు. ఆయన దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు విచారణ జరిపింది. ఓపెన్ కోర్టులో నాగార్జున సహా సాక్షులుగా ఉన్న యార్లగడ్డ సుప్రియ, మెట్ల వెంకటేశ్వర్లు వాంగ్మూలాన్ని న్యాయమూర్తి ఇప్పటికే రికార్డు చేశారు.

## ప్రజాభిప్రాయ సేకరణ పేరుతో అరెస్టులా

### మండిపడ్డ బిఆర్ఎస్ నేత హరీష్ రావు



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో నిర్మించ తలపెట్టిన అదానీ–అంబుజా సిమెంట్ పరిశ్రమపై నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణకు భారాస నేతలు వెళ్లకుండా అడ్డుకోవడం దుర్మార్గమని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. నల్గొండ జిల్లాలో భారాస నాయకులను అరెస్టు చేయడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్వేచ్ఛగా జరగాల్సిన ప్రజాభిప్రాయ సేకరణను, నిర్బంధాల మధ్య నిర్వహించడం అప్రజాస్వామి కమని విమర్శించారు. ప్రజాపాలన అంటూ నిర్బంధ పాలన కొనసాగించడం సిగ్గుచేటని కాంగ్రెస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. అక్రమంగా అరెస్టులు చేసిన భారాస నాయకులు, ప్రజా సంఘాల నేతలు, పర్యావరణవేత్తలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## నాలుగేళ్ల చిన్నారిపై అత్యాచార యత్నం

### నిందితుడిపై ఫోక్సో చట్టం నమోదు

హైదరాబాద్,అక్టోబర్ 23(ఆర్ఎన్ఎ): దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని భౌరంపేటలో ఈనెల 12న నాలుగేళ్ల చిన్నారిపై యోగి అనే వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడని బాధిత కుటుంబం మేడ్చల్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫోక్సో చట్టం కింద ఆ వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు డీసీపీ కోటిరెడ్డి తెలిపారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరుగుతుందని, వైద్య నివేదికలు రాగానే తదుపరి చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా ఈ కేసుపై దర్యాప్తు జరిపి నిందితుడిని కఠినంగా శిక్షించాలని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ డీసీపీ కోటిరెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తల్లి తండ్రులు తమ పిల్లల్ని నిత్యం కనిపెట్టుకొని ఉండాలని వారు సూచించారు.

# గంగారెడ్డి హత్యపై ప్రభుత్వం సీరియస్

### చేసిని వారిని..చేయించిన వారినీ వదలబోం

### మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** జగిత్యాలలో కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్యపై ప్రభుత్వం సీరియస్‌గా ఉందని, దోషులను వదిలేది లేదని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. మర్డర్ ఎవరు చేసినా.. ఎవరు చేయించినా వదిలేది లేదని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీతో ఇప్పటికే మాట్లాడటం జరిగిందని తెలిపారు.జగిత్యాలలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడి హత్య, ఆ తరువాత జరిగిన పరిణామాలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. జీవన్ రెడ్డితో ఇప్పటికే పీసీసీ చీఫ్ మాట్లాడారని తెలిపారు. జీవన్ రెడ్డితో నేను కూడా మాట్లాడుతా అని మంత్రి చెప్పారు. జీవన్ రెడ్డి పార్టీలో అత్యంత సీనియర్ నేత అని... ఆయన సేవలను తాము వినియోగించుకుంటామన్నారు. పార్టీలో జీవన్ రెడ్డి గౌరవానికి భంగం కలిగించమని వెల్లడించారు. చనిపోయిన బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. జీవన్ రెడ్డి కంటే ముందే మా కుటుంబం కాంగ్రెస్‌లో ఉంది. గంగారెడ్డి హత్యకు నాకు సంబంధం లేదని ఎమ్మెల్యే సంజయ్ స్పష్టం చేశారు. వేరే కారణాలతోనే గంగారెడ్డి హత్య జరిగిందన్నారు. గంగారెడ్డి హత్యతో కొందరు రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని వ్యాఖ్యలు చేశారు. తాను జగిత్యాల అభివృద్ధి కోసమే రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. గంగారెడ్డి హత్యపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాల్సిందే అని ఎమ్మెల్యే సంజయ్ పేర్కొన్నారు. మరోవైపు ముఖ్య అనుచరుడు గంగారెడ్డి హత్యతో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర మనోవేదనకు గురయ్యారు. గంగారెడ్డి హత్యకు నిరసనగా జగిత్యాలలో నిరసనలు కూడా చేపట్టారు. ఒకనొక సమయంలో పార్టీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు జీవన్ రెడ్డి. టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో ఫోన్‌లో మాట్లాడే సమయంలోనూ ఎమ్మెల్సీ అసహనం వ్యక్తం చేశారు. నా 40 ఏళ్ల రాజకీయ జీవితానికి కాంగ్రెస్ మంచి బహుమతి ఇచ్చింది. పార్టీలో కొనసాగడం సాధ్యం కాదు. ఇంతకాలం మానసికంగా అవమానాలకు గురైనా భరించా. ఇప్పుడు భౌతిక దాడులకు పాల్పడుతురు. దయచేసి నన్ను క్షమించండి అన్నా అంటూ జీవన్ రెడ్డి ఫోన్ కట్ చేశారు. అంతేకాకుండా... మీ పార్టీకి.. మీకు ఓ దండం.. మీ పార్టీలో నేను ఇక ఉండను.. ఇక నైనా బతక నివ్వండి అంటూ విప్ లక్ష్మణ్ కుమార్‌తో వ్యాఖ్యలు చేశారు.అయితే గంగారెడ్డి హత్యతో జగిత్యాల జిల్లాలో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. హత్యకు నిరసనగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నిరసనకు దిగారు. జగిత్యాలలోని పాత బస్టాండ్ ఆవరణలో నడి రోడ్డుపై కూర్చొని ఆందోళనకు దిగారు. ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే లక్ష్మణ్ కూడా జీవన్‌రెడ్డితో కలిసి ఆందోళనకు దిగారు. పోలీసులు డౌన్ డౌన్ అంటూ కార్యకర్తల నినాదాలు చేశారు. దాదాపు రెండు గంటల పాటు ఎమ్మెల్సీ ధర్నా చేశారు. మరోవైపు గంగారెడ్డిని హత్య చేసిన నిందితుడు పోలీసుల ఎదుట లొంగిపోయాడు. అలాగే నిందితుడి నుంచి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. కాల్ డేటా, వాట్సాప్ డేటాను పరిశీలిస్తున్నారు. అలాగే పోలీసులతో నిందితుడికి సంబంధాలపై విచారణ కొనసాగుతోంది.

## సరస్వతీ పవర్ వాటాల్లో వివాదం

### షర్మిల, విజయమ్మలపై జగన్ పిటిషన్

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ వాటాల పంపకాల వివాదంలో మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ తన తల్లి విజయమ్మ, చెల్లి షర్మిలపై నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ లో పిటిషన్ దాఖలు చేశారు. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, వైఎస్.షర్మిల, వైఎస్ విజయమ్మ, చాగరి జనార్ధన్ రెడ్డి, కేతిరెడ్డి యశ్వంత్ రెడ్డి, రీజినల్ డైరెక్టర్ ఆగ్నేయ ప్రాంతం, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, తెలంగాణను ప్రతివాదులుగా చేర్చారు.తాము కంపెనీ అభివృద్ధి కోసం కృషి చేశామని, 2019 ఆగస్టు 21న చేసుకున్న అవగాహన పత్రం ప్రకారం విజయమ్మ, షర్మిలకు షేర్లు కేటాయించామని, కానీ వివిధ కారణాలతో కేటాయింపు జరగలేదని పిటిషన్ లో పేర్కొన్నారు. ఇప్పుడు ఆ కంపెనీకి సంబంధించిన షేర్లను ఉపసంహరించుకోవాలని నిర్ణయం తీసుకున్నట్లు పిటిషన్ లో పేర్కొన్నారు. షర్మిల ఇటీవల రాజకీయంగా తనకు వ్యతిరేకంగా తీసుకున్న నిర్ణయం కారణంగా ఆ ఆఫర్ ను వెనక్కి తీసుకుంటున్నట్లు జగన్ తన పిటిషన్ లో పేర్కొన్నారు.

## 28 నుంచి నవంబర్ 13 వరకూ బీసీ కులగణన

### మాజీ ఎంపీ వి.హనుమంతరావు వెల్లడి

**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ లో అక్టోబర్ 28 నుంచి నవంబర్ 13 వరకూ బీసీ కులగణన చేపట్టనున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ వి.హనుమంతరావు తెలిపారు. ఈనెల 28నుంచి అధికారుల ఇళ్లకు వస్తారని, వారు అడిగిన సమాచారం ఇవ్వాలని ఆయన ప్రజలను సూచించారు. కులగణన జరగాలని చెప్పిన ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని, గణన జరిగితే వెనకబడిన వర్గాలకు న్యాయం జరుగుతుందని ఆయన ఎప్పుడో చెప్పాలని మాజీ ఎంపీ అన్నారు. రైతులు, విద్యార్థులు ఇలా అందరి సమస్యలు తెలిసిన నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ వి.హనుమంతరావు మాట్లాడుతూ.. ' కులగణన చేసేందుకు గ్రామాలకు, మండలాలకు అధికారులు వస్తారు. ప్రజలు వివరాలు ఇచ్చి సహకరించాలి. బీసీ కులగణన జరిగితే వారి జనాభా ఎంతో తెలుస్తుంది. ఎస్సీ, ఎస్టీలు అందరూ వారి జనాభా తెలియాలని అడుగుతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన తెలంగాణలో మొదలుపెట్టారు.

## ఎడిటోరియల్

ఈవీఎం ట్యాంపరింగ్ వందశాతం జరుగుతున్నదని ఈవీఎంల వ్యవహారంపై కాంగ్రెస్ పార్టీ నేత, మాజీ ఎంపీ చింతా మోహన్ సంచలన ఆరోపణలు చేశారు. ఎలన్ మస్క్ వంటి టెక్ నిపుణులు సైతం ఈ విషయాన్ని అనేకసార్లు చెప్పారని గుర్తు చేశారు. ప్రతిపక్షాలను దెబ్బతీసేందుకు అధికార పార్టీ చేసే ప్రయోగం ఇదని వ్యాఖ్యానించారు. భాతదేశ ప్రజాస్వామ్యం నిలబడాలంటే బ్యాలెట్ పోలింగ్ విధానం కావాలని డిమాండ్ చేశారు. అభివృద్ధి చెందిన అమెరికా వంటి దేశాల్లోనే బ్యాలెట్ ఓటింగ్ జరుగుతుందని గుర్తు చేశారాయన. బుధవారం నాడు మీడియాతో మాట్లాడిన ఆయన.. మితిమీరిన విశ్వాసంతోనే హర్యానాలో కాంగ్రెస్ ఓడిపోయిందన్నారు. ఇదే సమయంలో ఏపీలోని పరిస్థితులపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ సెక్రటేరియట్ రాజభోగంలా ఉంటే.. ఆంధ్రాలో ఐదు షెడ్‌లు వేసి సెక్రటేరియట్ అంటున్నారని ఎద్దేవా చేశారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి.. ఇప్పటికీ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టలేకపోయారని విమర్శించారాయన. కూటమి ప్రభుత్వం 100 రోజుల్లో ఏ ఒక్క పథకం అమలు

## ఇవిఎంల ట్యాపంరింగ్ ముమ్మాటికీ నిజమే

### ఎలన్ మస్క్ లాంటి వారే ఆరోపిస్తున్నారు

### రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశ పెట్టలేని దుస్థితిలో చంద్రబాబు

### మాజీ ఎంపి చింతామోహన్ విమర్శలు

చేయలేకపోయిందన్నారు. రాష్ట్రంలో పెన్షన్లు తప్ప ఇప్పటి వరకు ఏమీ అమలు కాలేదని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టు అంశంపైనా చింత మోహన్ షాకింగ్ కామెంట్స్ చేశారు. నలుగురు ముఖ్యమంత్రులతో పని చేసిన రిటైర్డ్ ఐఏఎస్ ప్రకారం.. పోలవరం ప్రాజెక్టు పూర్తి కాదన్నారు. ప్రపంచంలో మూడు కంపెనీలు తప్ప.. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడం ఎవరి వల్లా కాదన్నారు. 4,000 వేల మంది గిరిజనులను ఖాళీ చేయిస్తే తప్ప పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ఆటంక తొలగదన్నారు. అమరావతి పూర్తి కాలేదు కానీ.. చెన్నై నుంచి రియల్టర్లు వచ్చి అమరావతిలో భూముల ధరలను పెంచేస్తున్నారని చింతా మోహన్ ఆరోపించారు. అమరావతి నిర్మాణం పూర్తి కావాలంటే ఇంకా 100 పైనే పడుతుందన్నారు. అమరావతిలో డ్రోన్స్ ఎగువరేయడం ఏం లాభం కలిగిందని ప్రభుత్వాన్ని చింతా మోహన్ ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వం.. రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పనపై దృష్టి సారించాలన్నారు. తిరుపతి లడ్డూపై అవాస్తవాలను ప్రచారం చేసి చంద్రబాబు బొక్కబోర్లా పడ్డారన్నారు. సూపర్ 6 పథకాలను అమలు చేయలేక డైవర్షన్ పాలిటిక్స్‌కు చంద్రబాబు నాంది పలుకుతున్నారని ఆరోపించారు. పేదలకు కావలసింది తక్కువ ధరలో నిత్యావసర సరుకులు, ఉపాధి కల్పన అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటే సిద్ధాంతాలు కలిగిన పార్టీ అని అన్నారు. జగన్, షర్మిల మధ్య వ్యవహారం వ్యక్తిగతం అన్నారు. గత చంద్రబాబుకు ఇప్పటికీ బాబుకు చాలా తేడా ఉందన్నారు. ప్రస్తుతం చంద్రబాబు నాయుడు ఢిల్లీ పెద్దల వద్ద సాగిల పడుతున్నారని విమర్శించారు.

## మూసీ సుందరీకరణ కాదు..మురికిని నివారించండి

### పేదల ఇళ్లను కూల్చడం సరికాదు: ఈటెల

మూసీ సుందరకీకరణ పేరుతో పేదలను తరిమి వేయవద్దని మల్కాజిగిరి భాజపా ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. పేదల ఇంటిని లాక్కోవడం సరికాదన్నారు. ముందు మూసీలో మురికి చేరకుండా చూడాలన్నారు. బుధవారం సాయంత్రం చైతన్యపురి డివిజన్ పరిధిలోని మూసీ నిర్వాసితులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈటల చేసిన పోరాటం వల్లే మా ఇళ్లు ఇప్పటికీ ఉన్నాయి. అయినా, మాకు ఆందోళనగానే ఉంది. మీరే మమ్మల్ని కాపాడాలి. మూసీ సుందరీకరణ కంటే మా ఇళ్లే ముఖ్యం. సుందరీకరణ కంటే ముందు డ్రైనేజీ క్లీన్ చేయండి. సియోల్ వెళ్లిన బృందం చూపిస్తుంది కదా.. తెల్లటి నీళ్లు. ఇక్కడ కూడా అలా చేస్తే మేమే వెళ్లిపోతాం. మేం కట్టుకున్న మంచి ఇళ్లు వదిలి.. డబుల్‌బెడ్రూమ్ ఇళ్లకి ఎలా వెళ్లగలం? వీళ్లు పెట్టే టెన్షన్‌కి ఆరోగ్యాలు పాడవుతున్నాయి. రూ.కోట్లు ఇచ్చినా.. మా ప్రాణాలు పోయినా మేం ఇక్కడి నుంచి కదలం అని పలువురు నిర్వాసితులు ఈటల వద్ద సమస్యలు ఏకరువు పెట్టారు.

## బిసి సమస్యల కోసం పార్లమెంట్ ముట్టడి

### 26న ముట్టడి కార్యక్రమం చేపడతామన్న కృష్ణయ్య

బీసీ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న బీసీలతో పార్లమెంట్‌ను ముట్టడిస్తామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు,మాజీ ఎంపీ ఆర్ కృష్ణయ్య వెల్లడించారు. బీసీలకు సామాజిక న్యాయం చేయకపోతే కేంద్రంపై మిలిటెంట్ పోరాటం చేస్తామని ప్రకటించారు. జాతీయ బీసీ కన్వీనర్ గుజ్జ కృష్ణ ఆధ్వర్యంలో 13 బీసీ సంఘాలు, 30 కుల సంఘాల నాయకులతో బుధవారం కాచిగూడ అభినందన్ హోటల్‌లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టి, జనగణనలో కులగణన చేయాలని డిమాండ్ చేశారు. ఉవ్వెత్తున ఎగిసిన తెలంగాణ ఉద్యమం లాగా బీసీ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని పేర్కొన్నారు. జనాభా దామాషా ప్రకారం కేంద్రం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని,అందుకు పార్లమెంట్‌లో రాజ్యాంగ సవరణ చేయాలని కోరారు. పార్లమెంట్‌లో బీసీ బిల్లు ప్రవేశపెట్టి అసెంబ్లీ, చట్ట సభల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.

## రాజకీయాల్లో కుటుంబాల తిష్ఠ!

**భారత రాజకీయ వ్యవస్థ మొత్తం కుటుంబ రాజకీయాలకు ఆలవాలంగా ఉంటోంది. కుటుంబ రాజకీయాలకు దూరంగా ఉండాలన్న కల సాకారం కావడం లేదు. కాంగ్రెస్‌లో కుటుంబ రాజకీయాలు పెనవేసుకు పోయాయి. అలాగే ప్రాంతీయ పార్టీల్లో ఇది మరీ ఎక్కువగా ఉంది. ఒక్క కుటుంబంలో ఎంతమంది ఉంటే అందరూ రాజకీయాల్లో ఉండాలనుకుంటున్నారు. తాజాగా ప్రియాంక వాద్రా కూడా వయనాడ్ ద్వారా రాజకీయ అరంగేట్రం చేయడం చూస్తే ఇది మరోమారు స్పష్టం అవుతుంది. ఒక్కొక్కరు రెండమూడు చోట్లా పోటీ చేయడం, గెలిచాక మరొకరిని దింపడం వంటివన్నీ ఖజానాపై భారం పడేలా చేస్తున్నాయి. తొలుత ఒక్కచోటే పోటీ చేసేలా చట్టం రావాలి.**



అలాగే కుటుంబంలో ఒక్కరికే రాజకీయ ప్రవేశం ఉండేలా చేయాలి. అప్పుడే దేశ ప్రజాస్వామ్యంలో ఇతరులకు చోటు దక్కుతుంది. రాజీవ్ కుటుంబంలో ఇప్పుడు మరొకరు అంటే ప్రియాంక రాకతో పార్టీ పూర్తిగా వారి గుప్పిట్లోకి వెళుతోంది. రేపు ఎక్కడో ఒకచోటు నుంచి రాబర్ట్ వాద్రా కూడా రాజకీయ ప్రస్తానం మొదలవుతుంది. రాహుల్ ఇప్పటికే వయనాడ్ వదులుకోవడంతో ప్రియాంక ఎంటర్ అవుతున్నారు. రాహుల్ రాయబరేలిని దక్కించుకున్నారు. సోనియా రాజ్యసభలో ఉన్నారు. ఇంట్లో ఉన్న ముగ్గురూ ఎంపిలుగా ఉండబోతున్నారు. రాబర్ట్ కూడా వస్తే వారింట్లోనే నలుగురు అవుతారు. ఇది ఎంతవరకు న్యాయమో ప్రజలు ఆలోచన చేయాలి. ఇలా కుటుంబంలోని అందరినీ చట్టసభలకు పంపితే వారికి దేశం పట్ల ఏమాత్రం బాధ్యత, చిత్తశుద్ది ఉంటుందో ప్రజలు ఆలోచించాలి. సోనియా కుటుంబంతో పాటు లాలూ ప్రసాద్ కుటుంబం, ఫరూక్ అబ్దుల్లా కుటుంబం, అమిత్ షా కుటుంబం, చంద్రబాబు కుటుంబం,కెసిఆర్ కుటుంబం, వెంకటస్వామి కుటుంబం.. కరుణానిధి కుటుంబం...ఇలా చెప్పు కుంటూ పోతే రాజకీయాల్లో అన్నీ కుటుంబాల అజమాయిషీలోకి వెళ్లాయి. వీరికి కుటుంబ అవసరాలు, స్వార్థం తప్ప ప్రజల గురించి ఆలోచన ఉండదు. భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు అందుకే నెరవేరడం లేదు. పాలకులు ఎప్పుడూ వీరే కావడం, కొత్తవారికి అవకాశం లేకపోవడంతో మార్పులు కానరావడం లేదు. కుటుంబ పార్టీలు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నాయి. అందుకే పాలనలో కొందరే నిరంతరంగా ఉండే విధానం పోవాలి. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో రొటేషన్ పద్దతి రావాలి. కుటుంబా లను దూరం పెట్టేలా సంస్కరణలు చేయాలి. ఒక్కరు ఒక్కచోటు నుంచే పోటీ చేయించగలగాలి. ఒక్కరికి రెండు పర్యాయాలు మించి అవకాశం లేకుండా చేయాలి. లేకుంటే వరుస పెట్టి వ్యాపారంలో లాగా అంతా రాజకీయాల్లో చేరి రాజకీయాలను, పాలనను వ్యాపారంగా మారుస్తున్నారు. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా ఉండకుండా రెండు టర్ముల కాలాన్ని గరిష్టంగా నిర్ణయించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు రావాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే ఇప్పుడు ప్రియాంక రావడంతో మొత్తం సోనియా కుటుంబం పెత్తనంలోకి పార్టీ వెళ్లిపోయింది. ఖర్గే పేరుకే కాంగ్రెస్ అధ్యక్షుడు అని చెప్పాలి. లాలూ పార్టీ కావచ్చు, కెసిఆర్, కరుణానిధిల పార్టీలు కావచ్చు... వారే రాజ్యాం ఏలుతున్నారు. రాజకీయా లను మారిస్తేనే యువతకు అవకాశం వస్తుంది. యువత రాజకీయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. దేశం పురోగమిస్తుంది. అందుకే ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే 75 ఏళ్ల స్వాతంత్ర్యోత్సవంలో ఇంకా

పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు కూడా పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. ఇదంతా కూడా ప్రజలు కోరి తెచ్చుకున్న దౌర్భాగ్యంగా చూడాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. ఇలా రాజకీయ కుటుంబాలను మోయాల్సిన ఖర్మ మనకు లేదని గుర్తించాలి. కుటుంబ పార్టీలను దూరం పెట్టడం అలవాటు చేసుకోవాలి. వారికి ఓటేయకుండా గట్టిగా నిలబడాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని కుటుంబ సంక్షేమం కోసం పాటుపడే దగుల్బాజీ రాజకీయాలకు చరమగీతం పాడాలి. ప్రజలు పట్టించుకోని కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా పదవిని పట్టుకుని ఉండే పద్దతికి స్వస్తి పలకాలి. కుటుంబాల నుంచి ఒక్కరికే ఛాన్స్ అన్నది రావాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ద విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జమిలి ఎన్నికలను వ్యతిరేకిస్తున్నది కేవలం ఓటమికి భయపడే అని ప్రజలు గుర్తించాలి. తరచూ ఎన్నికలు దేశ ఖజానాను దోచేస్తున్నాయి. జమిలి ఎన్నికలకు నిలబడ్డ బిజెపి, ఇలాంటి సంస్కరణ లను కూడా తేవాలి. కుటుంబ పార్టీలను దూరం పెట్టాలి. లేదా కుటుంబంలో ఒక్కరే రాజకీయాలకు అర్హులుగా చేయాలి. అప్పుడే మార్పు వస్తుంది. అప్పుడే ఇంటిల్లిపాదీ రాజకీయాల్లో చేరి ప్రజల నెత్తిన కూర్చునే ఖర్మ తప్పుతుంది. ప్రజాస్వామ్యం బలపడుతుంది.

## పాక్‌తో సయోధ్యకు కృషి చేయాల్సిందే

### కాశ్మీర్ శాంతికి అదే మార్గం

### మళ్లీ పాతపాట పాడిన మెహబూబా ముఫ్తీ

శ్రీనగర్,అక్టోబర్ 23(ఆర్ఎన్ఎ): జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, రక్తపాతంపై పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ చీఫ్ మెహబూబా ముఫ్తీ పాత పల్లవే అందుకున్నారు. ఉగ్రవాదం, రక్తపాతానికి తెరపడాలంటే భారత్, పాక్ మధ్య సయోధ్య ఒక్కటే ఏకైక మార్గమని అన్నారు. అక్టోబర్ 20న గందేర్‌బల్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన డాక్టర్ షానవాజ్ దర్ నివాసానికి మెహబూబా ముఫ్తీ బుధవారంనాడు వెళ్లారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ, ఇరుదేశాల శత్రుత్వం మధ్య జమ్మూకశ్మీర్ ప్రజలు చిక్కుకుపోయారని అన్నారు. రెండు దేశాల శత్రుత్వం మధ్య జమ్మూకశ్మీర్ ప్రజలు చిక్కుకుని విలవిల్లాడుతున్నారు. వారి ప్రాణాలు, ఆస్తులు, ప్రతీదీ కోల్పోతూ బాధితులుగా మారుతున్నారు. మన పేద కార్మికులు సైతం బాధితులవుతున్నారు. డాక్టర్ షానవాజ్ కూడా ఈ తరహా బాధితుడే' అని మెహబూబా ముఫ్తీ అన్నారు.మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి చేసినట్టుగానే ఇరుదేశాలు కలిసి కూర్చుని సయోధ్య సాధించడం ఒక్కటే మార్గమని, అలాకాకుంటే ఇలాంటి దాడులు కొనసాగుతూనే ఉంటాయని మాజీ సీఎం అన్నారు. రెండు దేశాల మధ్య యుద్ధం కొనసాగినంత కాలం జమ్మూకశ్మీర్ ప్రజలు బాధితులుగానే మిగిలిపోతారన్నారు. ముఫ్తీ మాత్రమే కాదు...జమ్మూకశ్మీర్‌లోని ప్రతి ఒక్కరూ ఈ యుద్ధానికి తెరపడాలని కోరుకుంటున్నారని అన్నారు. రెండు దేశాలు మాట్లాడుకుని జమ్మూకశ్మీర్‌ను రక్తపాతం చెర నుంచి విడిపించాలని సూచించారు. దీనికి ముందు, డాక్టర్ షానవాజ్ దర్ కుటుంబ సభ్యులను జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సైతం పరామర్శించారు. గందేర్‌బల్‌లోని టన్నెల్ నిర్మాల కార్మికులపై గత ఆదివారంనాడు ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఇద్దరు కార్మికులు అక్కడికక్కడే మరణించగా, మరో నలుగురు, డాక్టర్ షానవాజ్ తీవ్రమైన గాయాలతో చికిత్సపొందుతూ మరణించారు.

## మహా వికాస్ అఘాడీ' కూటమిలో సీట్ల సర్దుబాటు

### 270 సీట్లపై సామరస్యపూర్వకంగా ఏకాభిప్రాయం

### మీడియా సమావేశంలో కూటమి నేతల వెల్లడి

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు విపక్ష 'మహా వికాస్ అఘాడీ' కూటమిలో సీట్ల సర్దుబాటు ఓ కొలిక్కి వచ్చింది. ఈ కూటమిలోని ప్రధాన భాగస్వామి పక్షాలైన శివసేన (యూబీటీ), కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్‌పీ) పార్టీలు 85 స్థానాల్లో చొప్పున పోటీచేయాలని నిర్ణయించాయి. 270 సీట్ల విషయంలో ఏకాభిప్రాయం కుదరగా.. మరో 18 స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ సహా ఇతర భాగస్వామ్యపక్షాలకు ఇచ్చేందుకు చర్చిస్తున్నట్లు కాంగ్రెస్ మహారాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే వెల్లడించారు. ఈ మేరకు ఆయన శివసేన (యూబీటీ) నేత సంజయ్ రౌత్, ఇతర నేతలతో కలిసి ముంబయిలో మీడియాతో మాట్లాడారు. మొత్తం 288 సీట్లకు గాను 270 సీట్లపై సామరస్యపూర్వకంగా ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిపారు. అయితే, సీట్ల పంపకాలపై తుది ఒప్పందానికి సంబంధించిన చర్చలు ఇంకా కొనసాగుతున్నట్లు చెప్పారు. దీనిపై సమాజ్‌వాదీ పార్టీతో పాటు కూటమిలోని ఇతర పార్టీలతో చర్చలు జరిపి.. గురువారం నాటికి అంతా పూర్తి చేస్తామని తెలిపారు. తామంతా మహా వికాస్ అఘాడీ కూటమిగా పోటీ చేస్తున్నామని.. ఎన్నికల్లో 'మహాయుతి కూటమి'పై విజయం సాధించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా.. సీట్ల సర్దుబాటులో జరుగుతోన్న జాప్యం పట్ల చిన్న పార్టీలు గుర్రుగా ఉన్న నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడటం గమనార్హం. సమాజ్‌వాదీ పార్టీ, ఆప్, లెఫ్ట్, పీడబ్ల్యూపీలు కూటమిలో ఉన్నాయి. 12 సీట్లు ఆశిస్తున్న సమాజ్‌వాదీ పార్టీ ఇప్పటికే ఐదు చోట్ల అభ్యర్థులను ప్రకటించింది. మరోవైపు, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు శివసేన (యూబీటీ) అభ్యర్థుల తొలి జాబితా విడుదలైంది. మొత్తం 65మందితో జాబితాను విడుదల చేసింది. ముంబయిలోని వర్లి నుంచి మాజీ సీఎం ఉద్ధవ్ ఠాక్రే తనయుడు ఆదిత్య ఠాక్రే పోటీ చేయనున్నారు.

## దూసుకొస్తున్న దావా తుఫాన్.. పలు రైళ్లు దారి మళ్లింపు

'దానా' తుపాను ప్రభావం నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే తాజాగా మరికొన్ని రైళ్లను రద్దు చేసింది. ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని కొన్ని రైళ్లను దారి మళ్లిస్తున్నట్లు పేర్కొంది. 23, 24, 25, 26, 27, 29 తేదీల్లో పలు రైళ్లను రద్దు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ తుపాను నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల్లోని ముఖ్య కేంద్రాల్లో రైళ్ల రాకపోకల సమాచారం కోసం 17 నగరాలు/పట్టణాల్లో హెల్ప్‌లైన్ నంబర్లను ఏర్పాటు చేశారు. ఇప్పటివరకు దాదాపు 200 రైళ్ల సర్వీసులను రద్దు, దారిమళ్లించినట్లు సమాచారం. మరోవైపు, ఈ తుపానుతో ఒడిశా ప్రభుత్వం అప్రమత్తమైంది. ముందస్తు చర్యల్లో భాగంగా ఇప్పటికే 23వ తేదీ నుంచి 25 వరకు జరగాల్సిన పరీక్షలన్నింటినీ రద్దు చేసింది. ఈ నెల 27న జరగాల్సిన ఒడిశా సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షను సైతం వాయిదా వేశారు. కొత్త తేదీని తర్వాత ప్రకటించనున్నట్లు అధికారులు తెలిపారు. అలాగే, ఈ నెల 24, 25 తేదీల్లో నందన్‌కానన్ జూ, బొటానికల్ గా÷-డ్గ÷న్‌లకు సందర్శకులను అనుమతించరాదని నిర్ణయించారు. అలాగే, నేటి నుంచి ఈనెల 25 వరకు సిమిలిపాల్ టైగర్ రిజర్వు, భితార్కనిక జాతీయ పార్కులను మూసివేస్తున్నట్లు తెలిపారు. తుపాను సమయంలో మూగ జీవాలకు ఆశ్రయం కల్పించాలని మత్స్య, పశుసంవర్ధక శాఖ మంత్రి గోకులానంద మల్లిక్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జంతువులు ఏవైనా గాయపడినట్లు గుర్తిస్తే.. 1962 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు.

# కౌడిపల్లి అటవిశాఖ కార్యాలయం ముందు రైతు ఆత్మహత్య యత్నం

## అటవిశాఖ అధికారులు లక్ష రూపాయలు డిమాండ్ చేస్తున్నారని ఆరోపణ

## తన భూమిలో వ్యవసాయం చేస్తుంటే అడ్డుకున్నరని రైతు బర్మావత్ శ్రీను మనస్తాపం

## విసుగు చెందిన రైతు శ్రీను ఒంటిపై డీజిల్ పోసుకొని ఆత్మహత్య యత్నం



హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 23 : తాను సాగు చేస్తున్న వ్యవసాయ పొలాన్ని అటవి శాఖ అధికారులు గుంజుకున్నారంటూ ఓ రైతు మనస్తాపానికి గురై ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గం, కౌడిపల్లి అటవి శాఖ కార్యాలయం ముందు బర్మావత్ శ్రీను అను రైతు ఒంటి పై డీజిల్ పోసుకొని ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. రైతు బర్మావత్ శ్రీను అంతారం గ్రామ శివారులో గల సర్వే నంబర్ 192/1/3.మూడు ఎకరాల పొలాన్ని తాను సాగు చేసుకుంటుండగా ఫారెస్ట్ అధికారులు వచ్చి ట్రాక్టర్ సీజ్ చేశారని, ఇదేంటని ప్రశ్నించగా ఫారెస్ట్ అధికారులైన రాజమణి, ఎఫ్ ఆర్ వో మనోజ్ కుమారులు కలిసి లక్ష రూపాయలు డిమాండ్ చేశారని, డబ్బులు ఇస్తే మరోచోట సాగు చేసుకోవడానికి భూమి చూపిస్తామంటూ తెలియజేశారని ఆవేదన వ్యక్తం చేశాడు. రైతు బర్మావత్ శ్రీను మాజి ప్రధాని మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు మూడు ఎకరాల పొలం సాగు చేసుకోవడానికి సర్టిఫికెట్ ఇచ్చారని చెప్పాడు. 2010 నుండి తాను పొలం సాగు చేసుకుంటున్నానని చెప్పాడు. తాను సాగు చేసుకుంటున్న సర్వే నెంబర్ గజ్వేల్ పరిధిలో చూపిస్తుందని అటవి శాఖ అధికారులు తనను ఇబ్బందులకు గురి చేస్తున్నారంటు వివరించారు. సాగు చేసుకుంటున్న పొలానికి సంబంధించిన పాస్ బుక్ రానందున ఫారెస్ట్ అధికారులు రాజమణి, మనోజ్ కుమార్ లు ఇబ్బందులకు గురిచేస్తూ లక్ష రూపాయలు డిమాండ్ చేస్తున్నారంటూ రైతు బర్మావత్ శ్రీను ఆరోపించాడు. తాను గతంలో ఈ భూమి గురించి కోర్టుకు కూడా వెళ్లానని బాధితుడు చెప్పాడు.




## వాటర్ బాటిల్ పై అదనంగా 5 వసూలు చేస్తున్న ఎస్ఆర్ వైన్స్

**చౌటుప్పల్ అక్టోబర్ 23 (క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీలో బుధవారం ఎస్ఆర్ వైన్స్ లో స్థానికులు మద్యం, వాటర్ బాటిల్ కొనుగోలు చేశారు. ఒక్క వాటర్ బాటిల్ పై రూ. 20 ఉండగా అదనంగా ?5 ఎక్కువ వసూలు చేస్తున్నారు. వినియోగదారులు ఇదేంటని అడగగా వారిపై ఎస్ఆర్ వైన్స్ సిబ్బంది దురుసుగా ప్రవర్తించారు. మేము అలాగే అమ్ముతాం ఏం చేస్తావో చేసుకో, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో అని వియోదారుల పై తురుసు ప్రవర్తనతో బెదిరింపులకు పాల్పడ్డారు. దీనిపై తక్షణమే సంబంధిత అధికారులు చర్య తీసుకొని అధికంగా వసూలు చేస్తున్న ఎస్ ఆర్ వైన్స్ యజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని వినియోదారులు కోరారు.

## గ్రామ మంచినీటి సహాయకులకు శిక్షణ తరగతులు




**పిట్లం క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని రైతు వేదికలో బుధవారం కామారెడ్డి జిల్లా మిషన్ భగీరథ ఆధ్వర్యంలో పిట్లం మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకులకు మూడవ రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఆఫీసర్లు గ్రామ మంచినీటి సహాయకులకు గ్రామంలోని చేతిపంపు బోర్లను ఎలా రిపేరు చేయాలో వాటికి ఏఏ వస్తువులు ఉపయోగపడతాయో వాటి గురించి గ్రామ మంచినీటి సహాయకులకు వివరించారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా మిషన్ భగీరథ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమేష్,ఏఈఈ సుధాకర్,ఏఈ సిహెచ్,రాచప్ప,మరియు మిషన్ భగీరథ నీటి నాణ్యత సిబ్బంది నీలేష్,విట్టర్,పిట్లం మండల ఎంపీడీవో కమలాకర్,ఎంపిఓ యాదగిరి,పిట్లం పంచాయతీ కార్యదర్శి యాదగిరి,ఆయా గ్రామాలకు చెందిన గ్రామ మంచినీటి సహాయకులు,తదితరులు పాల్గొన్నారు.




## పారిశుధ్య పనులను పరిశీలించిన కమీషనర్ శరత్‌చంద్ర

**గండిపేట్(క్రైం మిర్రర్):** పారిశుధ్య నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లు లేకుండా తమ విధులను సక్రమంగా నిర్వహించాలని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. బుధవారం కార్పొరేషన్ పరిధిలోని కాళీమందిర్, జీఆర్‌కే మెయిన్ రోడ్డు, చంద్రయ్యనగర్ కాలనీ తదితర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయానే ప్రధాన రహదారులను కార్మికులు శుభ్రం చేయాలన్నారు. ఎక్కడ చెత్త చెదారాలు పేరుకుపోకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీ,రెవెన్యూ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలి...!!

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్...!!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** అటవీ, రెవెన్యూ భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశించారు. బుధవారం సమావేశం హాల్ నందు ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అటవీ, రెవెన్యూ రికార్డుల ప్రకారం భూ సమస్యలను రికాన్సిలేషన్ చేసి తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.అటవీ భూములు, రెవెన్యూ భూములకు సంబంధించి అధికారులు జాయింట్ తనికి చేసి రిపోర్ట్ ఇవ్వాలన్నారు.మండలాల వారీగా అసైన్మెంట్ రిజిస్టర్ వెరిఫై చేసి, పూర్తి స్థాయిలో తనిఖీ చేసి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, అటవీ శాఖ జిల్లా అధికారి జ్ఞానేశ్వర్, ఏడి సర్వే ల్యాండ్ అధికారి రాంరెడ్డి, ఆర్డీఓ వాసు చంద్ర, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, తాసిల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన: తహసిల్దార్ హరికృష్ణ

**చౌటుప్పల్ అక్టోబర్ 23 (క్రైమ్ మిర్రర్ ):** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం లోని దండు మల్కాపురం, అల్లాపురం, ఎనగంటి తండా, చిన్న కొండూరు గ్రామాలలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం చౌటుప్పల్ తహసిల్దార్ హరికృష్ణ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఏడి వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి పాల్గొని వారి చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ... రైతులు తాము పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో విక్రయించి ప్రభుత్వ కనీసం మద్దతు ధరను పొందాలన్నారు. రైతులు కచ్చితంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హరినాయక్, బి సత్యం, వెంకటేశ్వర్లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మిర్యాలగూడలో 37 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ :** మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు సుమారు 37 క్వింటాళ్ల (74 బస్తాల) పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారని, టూ టౌన్ ఇన్స్పెక్టర్ పి. నాగార్జున బుధవారం విలేఖరులకు తెలిపారు. బంగారిగడ్డలోని భాగ్యనగర్ కాలనీలో బుధవారం మధ్యాహ్నం 12 గంటల సమయంలో పెట్రోలింగ్ వాహనం సంచరిస్తుండగా, త్రిపురారం మండలం రూపులతండాకు చెందిన పాతులోత్ బాలు అనే వ్యక్తి, తన మోటారు సైకిల్ పై రెండు బస్తాల పిడిఎస్ బియ్యాన్ని తరలిస్తూ పట్టుబడ్డాడు.పోలీసులు అతనిని విచారించగా, అతను రామచంద్రగూడెంలో ఒక గదిని అద్దెకు తీసుకుని చుట్టుపక్కల ప్రాంతాలైన బంగారిగడ్డ, రామచంద్రగూడెం, తాళ్లగడ్డ ప్రాంతాల్లో తెల్ల రేషన్ కార్డుదారుల వద్ద నుండి పిడిఎస్ బియ్యాన్ని తక్కువ ధరకు సేకరించి,అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నట్టు వెల్లడించారు. బియ్యాన్ని తన గదిలో నిల్వ ఉంచి,అక్కడ నుండి అక్రమంగా అమ్ముతూ డబ్బులు సంపాదిస్తున్నాడని పోలీసులు గుర్తించారు.పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసిల్దార్ ఎస్కే జావేద్, సిబ్బందితో కలిసి 50 కేజీల బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై మిర్యాలగూడ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రిమినల్ కేసు నమోదు చేసి, దర్యాప్తు జరుపుతున్నామని ఇన్స్పెక్టర్ నాగార్జున తెలిపారు.

## ఫోటోగ్రాఫర్ నాగయ్య మృతి జర్నలిస్టులు సంతాపం



క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ: మిర్యాలగూడ మండలం అవంతిపురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ పొడిశెట్టి నాగయ్య (52) బుధవారం ఉదయం కన్నుమూశారు. గతవారం కోదాడ–జడ్చర్ల రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయన, నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో మొదట చికిత్స పొందారు. అనంతరం హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ మరణించారు. నాగయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.నాగయ్య మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు. తెలంగాణ మట్టిమనిషి వెనెపల్లి పాండురంగారావు, జర్నలిస్టులు కె.నాగయ్య, కె.హమీదుద్దీన్, ఎండీ.అస్లం, ఎస్కే.అయూబ్, వెంకన్న, మంద సైదులు, ఉప్పుతల్ల మహేష్, మాజీ జడ్పీటీసి దోసపాటి శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మర్రి ఇలియాస్, భాస్కర్ తదితరులు ఆయన కుటుంబానికి తమ సానుభూతి తెలిపారు.

# బషీరాబాద్‌లో దొంగల హల్ చల్...!!

### ఒకే రాత్రి మూడు ఇళ్లలో చోరీ...!!

### చోరీ జరిగిన ఇండ్లను పరిశీలించిన డిఎస్పి బాలకృష్ణారెడ్డి...!!



**క్రైమ్ మిర్రర్ వికారాబాద్ జిల్లా ప్రతినిధి:** ఒక్క రాత్రే మూడు ఇళ్లలో చోరీలకు పాల్పడిన సంఘటన వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండల పరిధిలో చోటుచేసుకుంది. పూర్తి వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని పర్శ నాయక్ తండా లో మంగళవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు మూడు ఇండ్లలోకి దూరి పలు విలువైన వస్తువులు,నగదు, బంగారం దోచుకెళ్లినట్లు బాధితులు తెలిపారు.బాధితుల ఫిర్యాదు మేరకు బషీరాబాద్ పోలీసులు పర్శ నాయక్ తండా చేరుకొని బాధితుల ఇండ్లు పరిశీలించారు.బషీరాబాద్ ఎస్ఐ ద్వారా విషయం తెలుసుకున్న తాండూర్ డీఎస్పీ బాలకృష్ణ రెడ్డి, గ్రామీణ సీఐ శ్రీనివాస్ రెడ్డి కలిసి ఘటన స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పండు ఇంట్లో నాలుగు తులాల బంగారం,16 తులాల వెండి పట్టీలు,రూ.20వేల నగదు కాగా, పక్కింట్లో నిద్రిస్తున్నా రాహుల్ అనే యువకుడి నుంచి సెల్ ఫోన్ దొంగిలించారు. చవాన్ గోపాల్ ఇంట్లో రూ. 40 వేల నగదును దోచుకెళ్లినట్లు బాధితులు పేర్కొన్నట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా డీఎస్పీ , గ్రామీణ సీఐ మాట్లాడుతూ దొంగతనానికి పాల్పడిన వారిని త్వరలో గుర్తించి పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# రణ రంగంగా మారిన ప్రజా అభిప్రాయ సేకరణ కార్యక్రమం

## రామన్నపేట చిట్యాల మండలాల నుండి భారీగా తరలివచ్చిన జన సందోహం

## అంబుజా సిమెంట్ మాకొద్దు అని ప్రగాఢులు, నినాదాలు చేసిన జనం

## కలెక్టర్ వాహనము చుట్టుముట్టిన నిరసనకారులు


## పిసిబి అధికారులు ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రజాభిప్రాయ సేకరణ





**రామన్నపేట క్రైమ్ మిర్రర్:** రామన్నపేట మండల పరిధిలో ఆదాని గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కు చెందిన అంబుజా సిమెంట్ కర్మాగార గ్రైండింగ్ యూనిట్ నిర్మాణం కొరకై నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణ రసాభాసగా జరిగింది.కాలుష్య నియంత్రణ మండలి పిసిబి అధికారులు ప్రభుత్వ ఆదేశాలమేరకు ప్రజాభిప్రాయ సేకరణ కు నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రజాభిప్రాయ సేకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసి అక్టోబర్ 23 బుధవారం రోజు నిర్వహించారు.ఈ సందర్భంగా యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్, పిసిబి ఇంజనీరింగ్ అధికారిని, ఆర్డీవో శేఖర్ రెడ్డి, ఆధ్వర్యంలో నిర్వహించారు.గత కొద్దిరోజులుగా అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మాణానికి వ్యతిరేకంగా పోరాడుతున్న పలు ప్రజా సంఘాలు పరిసర ప్రాంతాల్లో సభలు సమావేశాలు నిర్వహించి కాలుష్యం వలన కలిగే ఆరోగ్య సమస్యల్ని వివరించారు. దీంతో ప్రజాభిప్రాయ సేకరణ కు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.నిరసన వ్యతిరేక నినాదాల మధ్యనే కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ అంబుజా సిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ 66 ఎకరాలలో ప్లాంట్ నిర్మాణం చేయబడతామనీ మరో 66 ఎకరాలు చెట్ల పెంపకం చేసి హరితవనం తయారు చేస్తామని, ఉత్పత్తికి ముడి సర్కును ట్రైన్ లేదా రోడ్డు మార్గాన ఇతర ప్రాంతాల నుంచి తీసుకొచ్చి ఇక్కడ మిక్సింగ్ చేసి రోజుకు 50 టన్నుల సిమెంటును ఎగుమతి చేస్తామనీ స్థానికులకు అర్హతని బట్టి 180 మందికి ఉద్యోగం కల్పిస్తామన్నారు. అనంతరం పలువురు నాయకులు మాట్లాడటం జరిగింది. ఎమ్మెల్సీ కోటిరెడ్డి,గుత్తా నరసింహారెడ్డి, గాదె శోభారాణి, మాజీ ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కల్లూరి మల్లేష్, బొడ్డుపల్లి వెంకటేశం, కూరెల్ల నరసింహాచారి, మాజీ ఎంపిటిసి రియాన్, న్యాయవాది జినక ప్రభాకర్ లు మాట్లాడుతూ డ్రైపోర్టు ఏర్పాటు చేస్తామని రైతులకు ఆశ చూపి భూములు కొనుగోలు చేసి ఇప్పుడు సిమెంటు పరిశ్రమ ఏర్పాటు చేస్తున్నామని ప్రజలను మోసం చేస్తే సహించేది లేదని గత నెల రోజుల నుండి పర్యావరణ పరిరక్షణ వేదిక కన్వీనర్ గా ఉండి ఆదాని అంబుజా కంపెనీకి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నామని, సన్న చిన్న కారు రైతుల పొట్ట గొట్టే కంపెనీని ఒప్పుకునేది లేదన్నారు. గాలి నీరు ధ్వని పూర్తి పర్యావరణ కాలుష్య కారకమైన సిమెంట్ కంపెనీ నిర్మాణ ఏర్పాటును ఉపసంహరించుకోవాలంటే డిమాండ్ చేశారు.కాలుష్య కారకమైన ఆదాని అంబుజా ఫ్యాక్టరీ మాకొద్దని పరిశ్రమలు అంటే ప్రజలకు మేలు చేసే విధంగా ఉండాలి అని ప్రజలకు హాని చేసే లా ఉండకూడదని అన్నారు. రామన్నపేట మండలాన్ని అభివృద్ధి చేసుకునే అంత శక్తి మాకు ఉందని పరిశ్రమ పేరుతో దొంగ అభివృద్ధి చేయాలని మాటలను ఆపేయాలని, ప్రజలకు హాని చేసే సిమెంట్రి ఫ్యాక్టరీ నిర్మాణానికి ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకునేది లేదన్నారు.





SR digi SCHOOL

SR Digi School Manikonda

Lanco Hills Road, Manikonda. PhNo:8886609267

| | | | | | |
|---|---|---|---|---|---|
| Admission No | MNK2529 | Receipt No | 24MNKMNK1113 | Date | 23 Oct 2024 |
| Enrollment Number | 23MNK0072 | Class | Class 10 | Section | A |
| Student Name | VANDANAM SANTOSH | Father Name | V BALNAGAIAH | Category | Day Scholar |

| Fee Type | Discount Amount | Paid Amount |
|---|---|---|
| School Essentials ( One Time ) | 0.00 | 6250.00 |
| Tuition Fee ( One Time ) | 0.00 | 18750.00 |
| | Total | 25000.00 |

| Mode of Payment | Amount (Rs.) |
|---|---|
| Cash | 25000.00 |

Rupees In Words : TWENTY FIVE THOUSAND RUPEES ONLY

Signature of Parent

Signature of Received Staff

## మణికొండ రెడ్డి ఫౌండేషన్ సభ్యుల ద్వారా పేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందజేత


**గండిపేట్(క్రైం మిర్రర్):** పేద విద్యార్థుల చదువుకు పేదరికం అడ్డుకాకూడదనే ఉద్దేశంతో మణికొండ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయాన్ని అందిస్తు వారిని విద్యాపరంగా ప్రోత్సహిస్తున్నామని శ్రీపతిరెడ్డి, రామసుబ్బారెడ్డి, శ్రీనాథ్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డిలు తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజల బాగోగులను దృష్టిలో పెట్టుకోని ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన తరగతికి చెందిన మణికొండ పంచవటి కాలనీకి చెందిన బాలనాగయ్య కుమారుడు వందనం సంతోష్‌కు ఆర్థిక సహాయం అందించామన్నారు. సంతోష్ స్థానికంగా ఉన్న ఎస్ఆర్ డీజీ స్కూల్‌లో 10వ తరగతి చదువుతున్నాడన్నారు. ఇందుకు సంబంధించిన 25 వేల రూపాయల స్కూల్ ఫీజును ఒకే సారి ఫౌండేషన్ ఆద్వర్యంలో చెల్లించామన్నారు. ఈ సందర్భంగా వందనం బాలనాగయ్య, శాంతమ్మలు ఎంఆర్ఎఫ్ సంస్థ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

## కాంగ్రెస్ నాయకులు మజ్జిగ నర్సింహ్మాయాదవ్, కోరని బాల్‌రాజ్‌లను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు



**గండిపేట్(క్రైం మిర్రర్):** మైలార్‌దేవ్‌పల్లి డివిజన్‌లోని ప్రేమవతిపేట కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మజ్జిగ నర్సింహ్మాయాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు కోరని బాల్‌రాజ్‌లను కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. వారి అనారోగ్యంగా ఉన్నారని తెలుసుకోని వారిని రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్, డివిజన్ అధ్యక్షులు ఎన్.ధనుంజయ్, సీనియర్ నాయకులు మజ్జిగ విజయ్‌కుమార్, గోల్కొండ రాజ్‌కుమార్, రవీందర్, శ్రీశైలం, రాజిరెడ్డి, అశోక్, మహేష్ తదితరులు వారిని కలిసి బాగోగులు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోని ప్రజాసేవలో భాగస్వాములు కావాలని కోరారు.

## ప్రజల మంచినీటి కష్టాలు తీరుస్తాం కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.ప్రేమ్‌గౌడ్



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజల నీటి ఇబ్బందులను తెలుసుకోని వాటి పరిష్కారంలో ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు టి.ప్రేమ్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ రాజీవ్ గృహకల్ప ఫేస్%-%1లో మంచినీళ్లు సంపులో ఉండే కరెంట్ మోటర్ షార్ట్ సర్క్యూట్‌తో కాలిపోవడం జరిగింది. గత నాలుగు రోజులుగా ప్రజలకు మంచినీల్లు లేక ఇబ్బందిగా ఉండడంతో వెంటనే కరెంట్ మోటర్‌ను బాగు చేయిస్తానని ఆయన ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాధారెడ్డి, బందారి యాదగిరి నేత, రాములు తదితరులు పాల్గొన్నారు.

# తమ్ముడు చేతిలో అన్న హత్య

## నలుగురితో కలిసి సుపారి హత్యకు కుట్ర

## వివరాలు వెల్లడించిన డీఎస్పీ రాజశేఖర్ రాజు



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** మాడ్గులపల్లి మండలం నారాయణపురం గ్రామంలో జరిగిన హత్యకేసులో అన్న కాకునూరి కొండయ్యను తమ్ముడు కాకునూరి శ్రీను మరచిపోయిన భూమి వివాదం కారణంగా హత్య చేయించాడని పోలీసులు వెల్లడించారు. ఈ నెల 16న జరిగిన ఈ ఘటనలో శ్రీను తో పాటు నలుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ విషయాన్ని మిర్యాలగూడ డీఎస్పీ కె. రాజశేఖర్ రాజు బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు.కాకునూరి నరసింహులు అనే వ్యక్తికి ముగ్గురు కుమారులు – లింగయ్య, కొండయ్య, శ్రీనివాసులు. లింగయ్య మరణించిన తరువాత, మొత్తం ఆరెకరాల భూమిని కాకునూరి శ్రీను తన పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు. ఇది బయటపడటంతో, రెండో అన్న కొండయ్య, తన రెండు ఎకరాల భూమి తన పేరున రిజిస్ట్రేషన్ చేయించాలని పట్టుబట్టారు. దీనిపై పెద్దల ముందు పంచాయతీ పెట్టినప్పటికీ, శ్రీనివాసుకు భూమి ఇవ్వాలన్న మనసు లేకపోవడంతో, అతను కక్ష పెంచుకొని సుపారి ఇచ్చి హత్యకు పన్నాగం పన్నాడు.కిరాయి హంతకులు వేముల నాగరాజు, పందిరి లింగస్వామి లకు రూ.50,000లు చెల్లించి, వారు శ్రీనివాసుతో కలిసి ఈ నెల 16న కొండయ్యపై దాడి చేశారు. కత్తితో పొడిచిన తర్వాత, చీరాల సురేష్, జిట్టబోయిన వెంకన్న సహాయంతో కొండయ్యను ఆటోలో ఎత్తుకుపోతుండగా, చుట్టుపక్కల వారు గమనించి అడ్డుకున్నారు. కొండయ్యను ఆసుపత్రికి తరలించే ప్రయత్నంలో మార్గమధ్యలో మరణించాడని పోలీసులు తెలిపారు.పూర్తి విచారణ అనంతరం కాకునూరి శ్రీను, నాగరాజు, లింగస్వామి, సురేష్, వెంకన్నలను పోలీసులు అరెస్టు చేశారు. బుధవారం వారిని స్థానిక జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరచి, జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.సమావేశంలో మిర్యాలగూడ రూరల్ సీఐ కె.వీరబాబు, మాడ్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్యలు వున్నారు.

# ఛలో హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం వద్ద మహాధర్నాను విజయంతం చేద్దాం



**గండిపేట్(క్రైం మిర్రర్):** ఈ నెల 25న ఛలో హైదరాబాద్ సిపిఎంఏ కార్యాలయం వద్ద మహాధర్నాను విజయవంతం చేయాలని గండిపేట మండల సీఐటీయూ కన్వీనర్ డప్పు ప్రవీణ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర కమటి పిలుపు మేరకు అక్టోబర్ 25న ఛలో హైదరాబాద్ సిడిఎంఏ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా ఈ మహాధర్నాకు వెళ్లడానికి అనుమతి కోరుతూ బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ శరత్‌చంద్రను కలిసి మెమోరండం అందించారు. ఈసందర్భంగా డప్పు ప్రవీణ్‌కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో, మున్సిపాలిటీలో సుమారు 65 వేల మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, ఎన్ఎంఆర్ ఫిక్స్‌డ్జి, పే డైలీ వేజ్ తదితర పద్దతుల్లో పని చేస్తున్నారన్నారు. సిబ్బంది పర్మినెంట్, కనీస వేతనం, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి ప్రభుత్వ సంక్షేమాలు అమలు కావడం లేదన్నారు. పని చేస్తున్న సమయంలో ప్రమాదలు జరిగి అనేక మంది మరణిస్తున్నారన్నారు. అటువంటి వారికి ఎలాంటి నష్టపరిహారం చెల్లించడం లేదన్నారు. కార్మికులకు రక్షణ సదుపాయాలు కల్పింగీచాలన్నారు. మున్సిపల్ సిబ్బందిని అందరిని పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం 26 వేలకు నిర్ణయించాలన్నారు.మున్సిపల్ కార్మికులకు ఎనిమిది గంటల పని దినాలను అమలు చేయాలి ప్రమాదాల్లో మరణిస్తున్న కార్మికులకు రూపాయల 25 లక్షల ఇన్సూరెన్స్ పథకాన్ని అమలు చేయాలన్నారు. రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26,000గా నిర్ణయించాలన్నారు. కార్మికులు మరణిస్తే దహన మట్టి ఖర్చులు నిమిత్తం 30000 తక్షణమే సాయంగా కుటుంబానికి అందజేయాలన్నారు. కార్మికులకు అందించే రైన్ కోట్లు స్వెటర్లు సబ్బులు, బట్టలు, కొబ్బరి నూనె ఇతర సామాగ్రిని పూర్తిస్థాయిలో అందజేయాలన్నారు. రాత్రివేళ డ్యూటీ చేసే కార్మికులకు ట్రాన్స్పోర్ట్ సౌకర్యం కల్పించాలన్నారు. పని ప్రదేశాల్లో రెస్ట్ రూములు ఏర్పాటు చేయాలన్నారు. పిఎఫ్ ఈఎస్ఐ డబ్బులను కార్మికుల ఖాతాల్లో జమ చేయడం లేదన్నారు. జమ చేయని మున్సిపల్ బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. కార్మికులకు వయసు పైబడి అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో గతంలో అవకాశం ఇచ్చారు మున్సిపాలిటీల్లో కార్మికుల స్థానంలో రీప్లేస్‌మెంట్ చేయడంలో అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని సవరణ చేసి సర్కులర్ జారీ చేయలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంల తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు యాదగిరి, సుభాష్, సురేష్, నవీన్, శ్రీధర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# మూసీ బాధితులకు బీజేపీ అండగా ఉంటుంది

## మూసీ పరివాహక ప్రాంతాల్లో పర్యటించిన బీజేపీ నాయకులు








**గండిపేట్(క్రైం మిర్రర్):** మూసీ బాధితులకు అండగా ఉంటూ వారి పక్షాన బీజే పీ పార్టీ పోరాడుతుందని అదిలాబాద్ శాసన సభ్యులు పాయాల్‌శంకర్, రాజేంద్రనగర్ నియోజకవర్గ కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డిలు అన్నారు. బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని హైదర్షాకోట్, బైరాగిగూడ, గంధంగూడ తదితర ప్రాంతాలలో మూసీ బాధితులతో సమావేశం అయ్యారు. ఇందులో విఘ్నేశ్వర కాలనీ, శివపురి కాలనీ, దత్తాత్రేయ కాలనీ, మారుతీనగర్, కార్వెల్ హొమ్స్, డ్రీమ్ హోమ్స్, కేంద్రవిహార్, విశాల్‌నగర్, సాయిహర్ష కాలనీ, సాయిరామ్‌నగర్, మధుపార్క్, రిచ్‌మండ్ విల్లాస్ ప్రాంతాలకు చెందిన వాసులతో సమావేశమైయ్యారు. వారి కష్టాలను అడిగి తెలుసుకోని తాము అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూసీ బాధితులకు న్యాయం జరిగే విధంగా భారతీయ జనతా పార్టీ బాధితులకు అండగా ఉంటుందని భరోసా కల్పించారు. మూసీ నిర్వాసితులు రూపాయి రూపాయి కూడబెట్టుకోని ఇల్లు నిర్మించుకుంటే ప్రభుత్వం అన్యాయం చేస్తుందన్నారు. కట్టుకున్న నివాసాలకు ఆ రోజు ఉన్న అధికారులు, ప్రభుత్వమే అన్ని అనుమతులు ఇచ్చిందన్నారు. ఇప్పుడు వచ్చి పేదలు ఇల్లు కులుస్తామంటే వారు ఎక్కడికిపోతారన్నారు. మూసిని మీరు సందరీకరణ చేయాలనుకుంటే మూసీ పునర్జీవం పోయాలనుకుంటే చేయాల్సిన కార్యక్రమాలు చాలా ఉన్నాయన్నారు. ఈ హైడ్రా పేరుతో ఈ హైదరాబాద్ శివారులో ఉన్న మురికి నీరు అంతా వచ్చి మూసీలో కలుస్తున్నప్పుడు దానికి పైపులైన్ ద్వారా ఎస్‌టిపిఎల్‌లు నిర్మించి ఫిల్టర్ చేసి మూసీలోకి వదిలిపెట్టాలన్నారు. కానీ ఆ ప్రక్రియ ఎక్కడ కూడా మొదలు పెట్టకుండా కట్టుకున్న ఇళ్లను కులుస్తాం భవిష్యత్తులో ప్రభుత్వమే రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తా అనే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. నిజంగా ప్రభుత్వానికి ఆ ఆలోచనే ఉంటే ఇవాళ ప్రతిపక్ష పార్టీల సలహాలు సూచనలు ఎప్పుడైనా తీసుకునే ప్రయత్నం ఎప్పుడైనా చేశారా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అసలు మూసీకి సంబంధించిన డిపిఆర్ ప్రభుత్వం దగ్గర సిద్ధంగా ఉందా, ఈ రోజు ఎటువంటి డిపిఆర్ లేకుండా ప్రభుత్వం ఏం చేయాలనుకుంటున్నరో ప్రజలకు స్పష్టం చేయకుండా ప్రజలకు సంబంధించిన సొంత ఆస్తులను ధ్వంసం చేసే అధికారం కూల్చడానికి ప్రభుత్వానికి ఏం అధికారం ఉందని ప్రశ్నించారు. ప్రజలకు ఉన్నటువంటి ఆస్తి, వారి భూములల్లో ఇళ్లు కట్టుకుంంటే దౌర్జన్యంగా అన్యాయంగా పేదల ఇల్లు కూల్చుతమంటే దాని భారతీయ జనతా పార్టీ ఎట్టి పరిస్థితిల్లో ఒప్పుకోదన్నారు. నాలుగు పర్యాయాలు గా ఉన్న ప్రకాష్ గౌడ్ తన సొంత ప్రయోజనాల కోసం పార్టీలు మారుతూ వోట్ వేసి గెలిపించిన ప్రజలకు పట్టించుకోకుండా విదేశీ పర్యటనలు చేయడం సిగ్గు చేటు అని ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. మూసీ పరివాహక ప్రాంత బాధితులు అంత ఏడుస్తునటువంటి పరిస్థితి, బాధితులందరూ మాట్లాడుతుంటే కళ్ళకు నీళ్ల వచ్చే పరిస్థితి ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. ప్రభుత్వ మాకు ఏ విధంగా సాయం చేయకున్నా పర్లేదు కానీ మేము కట్టుకొని లైన్లను కులుస్తే ఎట్లా అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని ఆయన వెల్లడించడం జరిగింది. ఇట్టి పరిస్థితుల్లో బాధితుల భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుంది అని భరోసాని ఇవ్వడం జరిగింది. పేద ప్రజలు కట్టుకున్న ఇండ్లను కూల్చివేస్తే ప్రభుత్వం సాధించేది ఏమీ లేదని, ప్రభుత్వం వెంటనే చేస్తున్న ప్రయత్నాన్ని విరమించుకోవాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుగ్యాల ప్రదీప్, రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహ్మారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీధర్, రాజేంద్రనగర్ అసెంబ్లీ కన్వీనర్ మల్లేష్‌యాదవ్, కార్పొరేషన్ అధ్యక్షులు మహేష్‌యాదవ్, మహాలింగంగౌడ్, భీమార్జున్‌రెడ్డి, వేణురెడ్డి, రవి, రఘు, ప్రశాంత్, నరేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## కందుకూరు మండలంలో బరితెగించిన మట్టి మాఫియా

**మాజీ మంత్రి స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఇలాకాలో ఇంత దారుణమా...?**

**ఓబులాపురం గనుల్లా తలపిస్తున్న బేగరికంచలో మట్టి తవ్వకాలు**

**ప్రభుత్వ భూమిలో దర్జాగా మట్టి తవ్వి కోట్లు సొమ్ము చేసుకుంటున్న భు భాకాసురులు**

**రాత్రి పగలు తేడాలేకుండా టిప్పర్ల తో మట్టి తరలింపు**

**అధికారులు నిద్రమత్తులో తులుతుంటే... అక్రమార్కులు మట్టి మాయలో తులుతున్నారు**

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలపరిధిలోని బేగరికంచ ప్రభుత్వ భూమిపై భు అక్రమార్కుల కన్ను పడింది ఓబుళపురం గానుల్ల తలపిస్తున్న మట్టి తవ్వకాలు ఇంత బహిరంగంగా ఇటచ్చిలు,జెసిబిల తో అర్ధరాత్రి గుట్టు చప్పుడు కాకుండా మట్టిని తవ్వి ఇతర ప్రాంతానికి తరలించి సొమ్ము చేసుకుంటున్న మట్టి మాఫియా, దాదాపు 5 ఎకరాలలో 15,నుండి 20 గజాల లోతు వరకు మట్టిని తవ్వి టిప్పర్లతో,పెద్దపెద్ద లారీలతో మట్టిని తరలిస్తున్నారు ఎలాంటి అనుమతులు లేకుండా మట్టి తవ్వాకాలు ఎలా జరుపుతారని గ్రామ ప్రజల ఆరోపణ. లారీలు అధిక బరువుతో పోవడం వలన రోడ్లు ద్వాంసం అవుతున్నాయని, దుమ్ము మట్టితో రోడ్లన్నీ నిండిపోతున్నాయని అగ్రహించుకొంటున్నారు.ప్రభుత్వ యంత్రాంగం ఏమి చేస్తుందని ప్రశ్నిన్నారు.స్థానిక ఎమ్మెల్యే మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఇలాకాలో ఇంత దారుణంగా మట్టి తరిస్తుంటే సంబదిత అధికారులు ఎం చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు నిద్రమత్తును వదిలి ప్రజా దానాన్ని దోచుకునే వాళ్లపై చేర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.





## ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేస్తే కూల్చివేస్తాం

### రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములు

**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలను చేపడితే వాటిని కూల్చివేయడం జరుగుతుందని రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములు వెల్లడించారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ టీఎన్‌జీవోస్ కాలనీలోని సర్వే నెంబర్ 156/1లో ప్రభుత్వ స్థలం ఉంది. ఇందులోని స్థలాన్ని ఆక్రమించి రాత్రికి రాత్రి నిర్మాణాలు చేపడుతున్నారని ఫిర్యాదు అందడంతో బుధవారం మైలార్‌దేవ్‌పల్లి పోలీసుల భారీ బందోబస్తు మధ్య కూల్చివేతలను చేపట్టారు. బాధితులు అడ్డుకునేందుకు ప్రయత్నించిన పోలీసులు వారిని పక్కకు జరిపించి కూల్చివేతలు చేపట్టారు. బాధితులు జేసీబీపై రాళ్లతో దాడి చేశారు. ఇందులో జేసీబీ అద్దాలు ధ్వంసమైయ్యాయి. లక్షలు కూబెట్టుకోని ప్లాట్ కోనుగోలు చేస్తే అక్రమ నిర్మాణం అంటూ కూల్చివేస్తుండడంతో బాధితులు కన్నీరుమున్నీరు అయ్యారు.





## ఎమ్మెల్సీ జీవన్ రెడ్డీకి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కౌంటర్ !

**నేను బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదు కాంగ్రెస్ లొ సభ్యత్వం తీసుకోలేదు !**



**జగిత్యాలజిల్లా ప్రతినిధి క్రైమ్ మిర్రర్):** ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిగారు ఫిరాయింపులని మాట్లాడుతున్నారు.. నేను ఇప్పటికీ కూడా బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదు, కాంగ్రెస్ పార్టీ సభ్యత్వం తీసుకోలేదు..జగిత్యాల నియోజకవర్గంలో నిన్నట్నుంచి జరుగుతున్న పరిణామాలు దురదృష్టకరం..సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గంగారెడ్డి హత్య బాధాకరం, తీవ్రంగా ఖండిస్తున్నాను..ఈ హత్యను సీనియర్ కాంగ్రెస్ నాయకుడై ఉండి జీవన్ రెడ్డి రాజకీయం చేయడం బాధాకరం, తీవ్రంగా ఖండిస్తున్నాను..గంగారెడ్డి హత్యకేసులో తన పక్కనున్నవారితో నా హస్తమున్నదని జీవన్ రెడ్డి మాట్లాడించడం చాలా దురదృష్టకరం..ఇవాళ ఫిరాయింపుల రాజకీయాల గురించి మాట్లాడుతున్న జీవన్ రెడ్డిది ఎలాంటి చరిత్రో అందరికీ తెలుసు... నాడు కాంగ్రెస్ ను తిడుతూనే రాజకీయాల్లోకి వచ్చిన చరిత్ర జీవన్ రెడ్డిది..ఎన్టీఆర్ క్యాబినెట్లో మంత్రై, నాదెండ్ల భాస్కర్ రావుతో కలిసి మళ్లీ పార్టీ ఫిరాయించి, ఎన్టీఆర్ ను ఏకాకిని చేసిండు జీవన్ రెడ్డి...స్వతంత్ర్యం రాకముందునుంచే మేం కాంగ్రెస్ వాదులం, కాంగ్రెస్ పార్టీ ఆఫీసుకు కేంద్రబిందువు మా ఇల్లు...కాంగ్రెస్ ప్రభుత్వంతో కలిసి పనిచేస్తే జగిత్యాల అభివృద్ధి చెందుతుందనేదే నా యోచన..

## వివాహ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న వేముల వీరేశం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపల్ పరిధిలోని బి.యన్.రెడ్డి గార్డెన్లో చిట్యాల కు చెందిన ఏళ్ళ మల్లేష్ కూతురి వివాహ కార్యక్రమానికి ఎమ్మెల్యే వేముల వీరేశం విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, పోకల దేవదాసు, పాటి మాధవరెడ్డి, బెల్లి సత్తయ్య,ఎరుపుల పరమేష్, కోసనం అశోక్, బట్టు ఐలేశ్, జగిని బిక్షం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

# 80 వేల పైకి పుత్తడి.. తులంపై రూ.750 పెరిగిన ధర

## రూ.5 వేలు అధికమైన కిలో వెండి

## దీపావళి డిమాండ్‌తో రికార్డుస్థాయికి ధరలు



న్యూఢిల్లీ: బంగారం ధరలు రాకెట్‌వేగంతో దూసుకుపోతున్నాయి. దేశీయంగా పండుగ సీజన్ కావడంతో అతి విలువైన లోహాలకు డిమాండ్ నెలకొన్నది. ఫలితంగా గత కొన్ని రోజులుగా రికార్డు స్థాయిలో దూసుకుపోతున్న పుత్తడి సోమవారం ఏకంగా 80 వేల మైలురాయిని అధిగమించి రికార్డు సృష్టించింది. దేశ చరిత్రలో ఇంతటి గరిష్ఠ స్థాయికి చేరుకోవడం ఇదే తొలిసారి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం పుత్తడి ధర ఒకేరోజు రూ.750 అధికమై రూ.80,650 పలికింది. మధ్యప్రాచ్యం దేశాల్లో అనిశ్చిత పరిస్థితులు నెలకొనడంతోపాటు పీపుల్స్ బ్యాంక్ ఆఫ్ చైనా వడ్డీరేట్లను తగ్గించడంతో మదుపరుల్లో ఆందోళన తీవ్రతరమైంది. దీంతో తమ పెట్టుబడులు ఈక్విటీ మార్కెట్ల నుంచి అతి విలువైన లోహాలవైపు మళ్లించడంతో వీటి ధరలు రికార్డు స్థాయిలో ఎగిశాయని ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది.

**ఆకాశానికి వెండి రేటు**

గత నాలుగు రోజులుగా పెరుగుతూ వచ్చిన వెండి సోమవారం మరో ఉన్నత శిఖరాలపైన ముగిసింది. నాణేల తయారీదారులతోపాటు పారిశ్రామిక వర్గాల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతో కిలో వెండి ఏకంగా రూ.5,000 అధికమై చారిత్రక గరిష్ఠ స్థాయిని తాకింది. ఒకేరోజు ఇంతటి స్థాయిలో పెరగడం కూడా ఇదేతొలిసారి కావడం విశేషం. గత శుక్రవారం రూ.94,500గా ఉన్న కిలో ధర సోమవారానికి రూ.99,500కి చేరుకున్నది. త్వరలో లక్ష రూపాయలకు చేరుకునే అవకాశాలున్నాయని ట్రేడర్లు వెల్లడిస్తున్నారు.

**తగ్గనున్న కొనుగోళ్లు**

రికార్డు స్థాయికి చేరుకోవడంతో పసిడి, వెండి అమ్మకాలు పడిపోయే ప్రమాదం ఉన్నదని ట్రేడర్లు హెచ్చరిస్తున్నారు. సామాన్యుడికి ఇప్పటికే దూరమైన బంగారం, భవిష్యత్తులో ఇదే ట్రెండ్‌లో దూసుకుపోతే మాత్రం లగ్జరీ వాళ్లు కూడా వెనుకంజవేసే అవకాశం ఉన్నదన్నారు. పసిడి వినిమయంలో రెండో అతిపెద్ద దేశమైన భారత్ ప్రతియేటా 800-900 టన్నుల మేర పుత్తడిని దిగుమతి చేసుకుంటున్నది. ఈసారి బడ్జెట్‌లో పుత్తడిపై సుంకాన్ని తగ్గిస్తూ నరేంద్ర మోదీ సర్కార్ తీసుకున్న నిర్ణయంతో బంగారం ధరలు 7 శాతం వరకు తగ్గాయి. మళ్లీ ఇప్పుడు రికార్డు స్థాయిలో పెరుగుతున్నాయి. అంతర్జాతీయ మార్కె ట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,735.30 డాలర్లు పలకగా, వెండి 34 డాలర్ల వ ద్ద ట్రేడవుతున్నది.

**ధరలు పెరగడానికి కారణాలు**

సైప్లై-డిమాండ్‌ల మధ్య అంతరం పెరగడంతోపాటు గనుల్లో ఉత్పత్తి పడిపోవడం, రీట్కసైకింగ్ రేట్లు అధికమవడం, పారిశ్రామిక వర్గాల నుంచి డిమాండ్ అధికంగా ఉండటం దేశ, విదేశాల్లో పసిడి నిల్వలు పెద్ద ఎత్తున పెంచుకుంటున్న సెంట్రల్ బ్యాంక్‌లు.

- ద్రవ్యోల్బణం పరిస్థితులూ మార్కెట్లో ధరల్ని ఎగదోస్తున్నాయి.
- పలు దేశాల కరెన్సీలు బలోపేతం కావడం, అమెరికా అధ్యక్ష ఎన్నికలు
- పశ్చిమాసియా దేశాల్లో ఉద్రిక్తకర పరిస్థితులు నెలకొనడం.
- చైనా వడ్డీరేట్లను పావుశాతం తగ్గించడంతో మదుపరులు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం.



## టయోటా రుమియన్ నయా మాడల్.?

బెంగళూరు: ప్రస్తుత పండుగ సీజన్‌ను దృష్టిలో పెట్టుకొని టయోటా కిర్లోస్కర్.. దేశీయ మార్కెట్లోకి 'రుమియన్' నయా మాడల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. లిమిటెడ్ ఎడిషన్‌గా విడుదల చేసిన ఈ మాడల్‌ను ప్రీమియం టీజీఏ ప్యాకేజ్ కింద రూ.20,608 విలువైన ప్రయోజనాలు కల్పిస్తున్నది. ఈ నెల 31 వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుందని పేర్కొంది. ఈ కారు రూ.10.44-13.73 లక్షల ధరల శ్రేణిలో లభించనున్నది.

## ఇప్పట్లో టారిఫ్‌లు పెంచం: బీఎస్ఎన్ఎల్





న్యూఢిల్లీ, అక్టోబర్ 22: ప్రభుత్వరంగ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ ఇప్పట్లో టారిఫ్ చార్జీలు పెంచేది లేదని స్పష్టంచేసింది. ఇప్పటికే టెలికం దిగ్గజాలు జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు టారిఫ్ చార్జీలను 30 శాతం వరకు పెంచిన విషయం తెలిసిందే. దీనిపై బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ రవి మాట్లాడుతూ..సమీప భవిష్యత్తులో టారిఫ్ చార్జీలను పెంచాలనుకోవడం లేదని, ప్రస్తుతం కస్టమర్ల సంతోషాన్ని, వారి విశ్వాసాన్ని గెలుచుకోవడానికి ప్రయత్నాలను వేగవంతం చేసినట్లు చెప్పారు. కంపెనీకి చెందిన నూతన లోగోను టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..వచ్చే ఏడాది లక్ష 4జీ సైట్లను నెలకొల్పాలనుకుంటున్నట్లు, భవిష్యత్తులో 5జీగా మారనున్నాయన్నారు.

### నూతన సేవల వివరాలు..

స్పామ్ బ్లాకర్స్: స్పామ్ రహిత నెట్‌వర్క్‌ను అందించేందుకుగాను సంస్థ కొత్త వ్యవస్థను అందుబాటులోకి తీసుకురాబోతున్నది. మోసపూరిత ఎస్ఎంఎస్‌లు, కాల్స్‌ను ముందుగా గుర్తించి, ఆటోమేటిక్ వాటిని బ్లాక్ చేయనున్నది.ఐపీ టీవీ: ఫైబర్ ఆధారిత ఇంటర్నెట్ లైవ్ టీవీ సర్వీసులను కూడా అందుబాటులోకి తీసుకురాబోతున్నది. దీంతో ఎఫ్‌టీటీహెచ్ యూజర్లకు 500 వరకు ప్రీమియం చానెళ్లను అందించనున్నది.ఏ సమయంలోనైనా సిమ్: సిమ్‌లకోసం ప్రత్యేక కియోస్క్ కేంద్రాలను నెలకొల్పుతున్నది. ఈ కేంద్రాల్లో సిమ్ యాక్టివేషన్, కేవైసీ ఇంటిగ్రేషన్ చేసుకోవచ్చును.

# 9 లక్షల కోట్లు ఆవిరి.. కుప్పకూలిన దేశీయ స్టాక్ మార్కెట్లు

## భారీగా నష్టపోయిన మార్కెట్లు



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా పెట్టుబడులను తరలించుకుపోవడం, అన్ని రంగాల్లో షేర్లు కుదేలవడంతో సూచీలు రెండు నెలల కనిష్ఠ స్థాయికి జారుకున్నాయి. అంతర్జాతీయ ఆర్థిక అనిశ్చితి పరిస్థితికి తోడు పశ్చిమాసియా దేశాల్లో యుద్ధమేఘాలు కమ్ముకోవడం మదుపరుల్లో ఆందోళన తీవ్రతరమైంది. దీంతో అమ్మకాల బటన్ నొక్కడంతో సెన్సెక్స్ 81 వేల దిగువకు పడిపోయింది. ఒక దశలో వెయ్యి పాయింట్లకు పైగా నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 930.55 పాయింట్లు లేదా 1.15 శాతం నష్టంతో 80,220.72 వద్ద ముగిసింది. ఆగస్టు 14 తర్వాత సూచీలకు ఇదే కనిష్ఠ స్థాయి ముగింపు. మరో సూచీ నిఫ్టీ కీలక మైలురాయి 24,500ని కోల్పోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 309 పాయింట్లు లేదా 1.25 శాతం నష్టపోయి 24,472.10 వద్ద ముగిసింది. దీంతో మదుపరుల లక్షల కోట్ల సంపద హరించుకుపోయింది. గత కొన్ని రోజులుగా లాభాల్లో కదలాడిన సూచీలు ఒక్కసారిగా కుప్పకూలడంతో మదుపరులు ఏకంగా రూ.9 లక్షల కోట్లకు పైగా సంపదను కోల్పోయారు. దీంతో బీఎస్ఈలో లిట్కసైన సంస్థల మార్కెట్ విలువ రూ.9,19, 374.52 కోట్లు కరిగిపోయి రూ.4,44,45, 649.22 కోట్లకు(5.29 ట్రిలియన్ డాలర్లు) పడిపోయింది.

తొలిరోజే హ్యుందాయ్‌కి ఎదురుదెబ్బ

స్టాక్ మార్కెట్లో లిట్కసైన తొలిరోజే హ్యుందాయ్ మోటర్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇష్యూ ధర కంటే 1.47 శాతం తక్కువ ధరకే లిట్కసైన కంపెనీ షేరు మార్కెట్ ముగిసే సమయానికి 7 శాతానికి పైగా నష్టపోయింది. ఇంట్రాడేలో 7.80 శాతం నష్టపోయి రూ. 1,807.05 వద్ద కనిష్ఠ స్థాయిని తాకింది. చివరకు 7.12 శాతం నష్టంతో రూ.1,820.40 వద్ద ముగిసింది. అటు ఎన్ఎస్ఈలోనూ 7.16 శాతం నష్టంతో రూ.1,819.60 వద్ద స్థిరపడింది. దీంతో కంపెనీ మార్కెట్ విలువ రూ.1, 47,914.98 కోట్లతో ఐదో అత్యంత విలువైన ఆటోమొబైల్ సంస్థగా అవతరించింది.

**పేటీఎం యూపీఐ సేవలకు అనుమతి**

పేటీఎంకు చెందిన యూపీఐ సేవలు తిరిగి ప్రారంభంకాబోతున్నాయి. ఆర్బీఐ నిషేధం విధించడంతో ఈ ఏడాది జనవరి నుంచి నెలలుగా నిలిచిపోయిన ఈ యూపీఐ సేవలకు మంగళవారం నేషనల్ పేమెంట్స కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అనుమతినిచ్చింది. దీంతో పేటీఎం నూతన యూపీఐ తిరిగి ప్రారంభంకాబోతున్నాయి.

# ఓరియంట్‌పై అదానీ కన్ను.. సిమెంట్ రంగంలో గుత్తాధిపత్యానికి పావులు



న్యూఢిల్లీ, అక్టోబర్ 22: అదానీ కన్ను పడిందంటే చాలు అది భస్మం కావాల్సిందే.. అన్నట్టు సాగుతున్నది ఆయన తీరు. దేశీయ వ్యాపార సామ్రాజ్యంలో మకుటం లేని మహారాజుగా ఎదుగుతున్న గౌతమ్ అదానీ.. సిమెంట్ రంగంలో గుత్తాధిపత్యం సాధించడానికి పావులు కదుపుతున్నారు. ఇప్పటికే పలు సిమెంట్ కంపెనీలను హస్తగతం చేసుకున్న అదానీ తాజాగా తన కన్ను ఓరియంట్ సిమెంట్‌పై పడింది. దక్షిణాదితోపాటు ఉత్తరాది మార్కెట్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి వేగంగా ప్రణాళికలు రచిస్తున్నారు. దీంట్లో భాగంగానే సీకే బిర్లా గ్రూపునకు చెందిన ఓరియంట్ సిమెంట్‌ను రూ.8,100 కోట్లతో కొనుగోలు చేయడానికి ముందుకొచ్చారు. దేశంలో రెండో అతిపెద్ద సిమెంట్ తయారీగా వెలుగొందుతున్న అంబుజా సిమెంట్.. సీకే బిర్లాతోపాటు నిర్దిష్ట వాటాదారులకు చెందిన 46.8 శాతం వాటాను రూ.3,791 కోట్లతో కొనుగోలు చేయబోతున్నది. దీంతోపాటు మరో 26 శాతం వాటాను ఒపెన్ ఆఫర్ ద్వారా కొనుగోలు చేయాలనుకుంటున్నట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ఈ కొనుగోలుకు అయ్యే నిధులను అంతర్గత వనరుల ద్వారా సేకరిస్తున్నది. ఈ ఏడాది అంబుజా కొనుగోలు చేసిన రెండో ఒప్పందం ఇది కావడం విశేషం. ఓరియంట్‌కు దేశవ్యాప్తంగా ఉన్న రెండు ప్లాంట్ల కెపాసిటీ 85 లక్షల టన్నులు. దీంతో అంబుజా సిమెంట్ ఉత్పత్తి సామర్థ్యం 97.4 మిలియన్ టన్నులకు చేరుకోనున్నది. 2028 నాటికి దేశవ్యాప్తంగా 140 మిలియన్ టన్నుల సిమెంట్‌ను ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న అదానీ గ్రూపు చిన్న స్థాయి సంస్థలను కొనుగోలు చేస్తున్నది. తన పోటీ సంస్థయైన అల్ట్రాటెక్ సిమెంట్ కెపాసిటీ 149.5 మిలియన్ టన్నులు.

**చిన్న సంస్థలే లక్ష్యం**

సిమెంట్ రంగంలో గుత్తాధిపత్యం సాధించడానికి అందివచ్చిన ఏ అవకాశాన్ని వదలడం లేదు దేశీయ కుబేరుడు గౌతమ్ అదానీ. ఇప్పటికే పలు చిన్న స్థాయి సంస్థలను తన ఖాతాలో వేసుకున్న ఆయన..ప్రస్తుతం తన కన్ను మధ్యస్థాయి సంస్థలపై పడింది. మూడు నెలల క్రితం హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న పెన్నా సిమెంట్‌ను కొనుగోలు చేసిన ఆయన తాజాగా అతిపెద్ద సంస్థయైన అల్ట్రాటెక్‌ను ఢీ కొట్టడానికి సిద్ధమయ్యారు.

**ఓరియంట్ వివరాలు**

- తెలంగాణలోని ఉమ్మడి ఆదిలాబాద్, కర్నాటకలోని చిత్తాపూర్, రాజస్తాన్‌లో ప్లాంట్లు ఉన్నాయి.
- ఈ మూడు ప్లాంట్ల కెపాసిటీ 85 లక్షల టన్నులు. మరో 81 లక్షల టన్నుల కెపాసిటీ కలిగిన ప్లాంట్లు సిద్ధమవుతున్నాయి.
- రాజస్థాన్‌లోని చిత్రఘడ్ వద్ద అధిక నాణ్యత కలిగిన లైమ్‌స్టోన్ గని కూడా ఉన్నది. దీంతో మరో 60 లక్షల టన్నుల కెపాసిటీ కూడా అందుకోనున్నది.
- అదానీ గ్రూపు కొనుగోలు చేసిన సంస్థలు..
- 
- హైదరాబాద్‌కు చెందిన పెన్నా సిమెంట్‌ను రూ.10,422 కోట్లకు కొనుగోలు చేస్తున్నట్లు ఈ ఏడాది జూన్‌లో ప్రకటించింది.
- సౌరాష్ట్రకు చెందిన సంఘీ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌ను రూ.5,185 కోట్లతో హస్తగతం చేసుకుంటున్నట్లు గతేడాది డిసెంబర్‌లో ప్రకటించింది.
- 2022లో అంబుజా సిమెంట్‌ను రూ.51 వేల కోట్లతో మెజార్టీ వాటాను కొనుగోలు చేసింది.

క్రైమ్ మిర్రర్
విలేకరులు కావలెను
క్రైమ్ మిర్రర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు సిటీ బ్యూరో, జిల్లా బ్యూరోలు, నియోజకవర్గం, మండలాలవారీగా అనుభవం కలిగిన రిపోర్టర్లు కావలెను.
ఆసక్తిగలవారు ఈ క్రింది నెంబరుకు సంప్రదించగలరు.
93934 46188

క్రైమ్ మిర్రర్
జాతీయం
గురువారం
24-10-2024
9

## ఎపిపిఎస్సీ చైర్‌పర్సన్‌గా అనూరాధ


### మాజీ ఐపిఎస్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు



**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర ప్రభుత్వం ఏపీపీఎస్సీ చైర్‌పర్సన్‌గా మాజీ ఐపీఎస్ అధికారి అనూరాధను బుధవారం నియమించింది. అనురాధను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆమె ఇప్పటి వరకు రాష్ట్రంలో వివిధ హోదాల్లో పని చేశారు. ఈ మేరకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆమోదంతో అనురాధను నియమిస్తూ సీఎస్ నీరభ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. గతంలో టీడీపీ హయాంలో ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ చీఫ్, హోంశాఖ కార్యదర్శిగా అనురాధ కీలక బాధ్యతలు నిర్వహించారు. ఏపీపీఎస్సీ బాధ్యతల్ని గాడిన పెట్టాలని భావిస్తున్న ప్రభుత్వం ఆ పనిని సమర్థంగా, నిష్పాక్షికంగా నిర్వహించే అధికారుల కోసం జల్లెడ పట్టింది. ఈ మేరకు ఏపీ క్యాడర్‌కు చెందిన అనురాధను నియమించింది. ఏఆర్ అనురాధ ఏపీలో ఇంటెలిజెన్స్ విభాగానికి అధిపతిగా పనిచేసిన మొదటి మహిళా ఐపీఎస్ అధికారిగా గుర్తింపు పొందారు. డీజీ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో కూడా ఆమె పనిచేశారు. ఉమ్మడి ఏపీలో వివిధ జిల్లాలకుగానూ ఎస్పీగా, ఐజీగా పనిచేశారు. ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్.. అనురాధ నియామకం పట్ల సానుకూలంగా ఉండటంతో ప్రభుత్వం ఆమెనే ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. వైసీపీ అధికారం కోల్పోయాక ఏపీపీఎస్సీ చైర్మన్ గౌతమ్ సవాంగ్ తన పదవికి రాజీనామా చేశారు. వైసీపీ హయాంలో ఏపీపీఎస్సీ గ్రూప్స్ పరీక్షల నిర్వహణలో అక్రమాలు జరిగాయని టీడీపీ అప్పట్లో తీవ్ర ఆరోపణలు చేసింది. అయితే ప్రభుత్వం మారినా.. గౌతమ్ సవాంగ్ పదవీ కాలం మరో ఏడాదిపాటు గడువు ఉంది. అయినప్పటికీ ఆయన తన పదవికి రాజీనామా చేశారు.

## తిరుమలలో టిక్కెట్ల దందా వ్యవహారం

### కలకలం రేపుతున్న దళారీల దందా



**తిరుమల,(క్రైమ్ మిర్రర్):** తిరుమల వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్ల దుర్వినియోగం తీవ్ర వివాదా స్పదమైంది. బ్లాక్‌లో వీఐపీ దర్శన టికెట్లు అమ్ముకుంటున్నారని ఇప్పటికే తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి.. ఇప్పటికే.. పలువురు ప్రజాప్రతినిధుల పేరిట విఐపి బ్రేక్ దర్శనం ఇప్పిస్తామని.. దళారులు భక్తుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ పోలీసులకు చిక్కిన విషయం తెలిసిందే.. ఇటీవల ఇదే విషయంలో ఏపీకి చెందిన ఓ ఎమ్మెల్సీ పై కూడా కేసు నమోదైంది.. బ్రేక్ టికెట్ల పేరిట డబ్బులు వసూలు చేసినట్లు ఆమెపై కేసు నమోదైంది. ఈ తరుణంలోనే ఓ రాష్ట్రానికి చెందిన సీఎం పేరుతో ఏకంగా.. ఆయన లెటర్ హెడ్ తో వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లను అమ్మేందుకు ప్రయత్నించి ఓ దళారీ అడ్డంగా బుక్కయ్యాడు. పాండిచ్చేరి సీఎం లేఖ ద్వారా విఐపి బ్రేక్ దర్శనం టికెట్లను ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేస్తున్న దళారికి తిరుమల పోలీసులు అతనికి దిమ్మతిరిగేలా చెక్ పెట్టారు. పుదుచ్చేరి సీఎం లేఖ ద్వారా వీఐపీ బ్రేక్ టికెట్లను విక్రయిస్తుండగా దళారీ బద్మనాభం అలియాస్ భరత్ ను తిరుమల టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పద్మనాభం ఈ నెల 21 న నెల్లూరుకు చెందిన ఐదుగురు భక్తులకు విఐపి బ్రేక్ దర్శనం ఇప్పిస్తానని రూ. 23 వేలు తీసుకున్నాడు.. విఐపి దర్శనం టికెట్స్ కాకుండా రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఇప్పించాడు. విఐపి దర్శనం టికెట్లు రాకపోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని నెల్లూరుకు చెందిన భక్తుడు విజయ్ కుమార్.. డిమాండ్ చేశారు. డబ్బులు తిరిగి ఇచ్చేందుకు బద్మనాభం నిరాకరించడంతో విజయ్ కుమార్ టిటిడి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు.. ఈ మేరకు భక్తుడు తిరుమల టూ టౌన్ పిఎస్ లో ఫిర్యాదు చేశాడు.. దీంతో అతని స్టేట్‌మెంట్‌ను విజిలెన్స్ ఇన్స్పెక్టర్ శంకర్ బాబు రికార్డ్ చేశారు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఇదిలాఉంటే.. బ్రేక్ దర్శనం టికెట్లు విక్రయించిన విషయంలో ఇటీవల ఏపీకి చెందిన ఎమ్మెల్సీ జకియా ఖానంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్సీ సిఫార్సు లేఖపై 6 టికెట్లు భక్తులు పొందినట్లు ఫిర్యాదు చేశారు. ఒక్కో టికెట్‌కు 10వేల రూపాయలు భక్తుల నుంచి తీసుకున్నట్లు చెప్పడంతో.. ఆమెపై పోలీసులు కేసు నమోదు చేశారు.. ఈ ఘటన జరిగిన కొన్ని రోజులకే.. పాండిచ్చేరి సీఎం లేఖ తో వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లను విక్రయించడం కలకలం రేపుతోంది.

## క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాల

### సిఐటియు జిల్లా నాయకుల డిమాండ్



**మంగళగిరి,(క్రైమ్ మిర్రర్):** మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ జంగయ్య అన్నారు. క్లాప్ ఆటో డ్రైవర్ల రెండు నెలల వేతనాలు చెల్లించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ మంగళగిరి కార్యాలయం ఎదుట బుధవారం ఆటో డ్రైవర్లు నిరవధిక సమ్మె శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. చాంగయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సాలీ సాలని వేతనాలతో క్లాప్ డ్రైవర్లుగా పనిచేస్తున్నారని, రెండు నెలలుగా కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. కనీస వేతనం 26 వేల రూపాయలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. 12,500 వేతనానికి మాత్రమే చేస్తున్నప్పటికీ సక్రమంగా వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు. పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వై కమలాకర్, ఎం బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి బాలకృష్ణ లు ప్రసంగించారు. క్రాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేతనాలు చెల్లిస్తేనే సమ్మె నిర్మిస్తారని అన్నారు.

## కడప జిల్లాలో లోయలోపడ్డ బస్సు

### 25మంది ప్రయాణికులకు గాయాలు

**కడప,(క్రైమ్ మిర్రర్):** వైఎస్ఆర్ జిల్లా పులివెందుల సమీపంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించబోయి ఆర్టీసీ పల్లె వెలుగు బస్సు 30 అడుగుల లోయలో పడింది. కదిరి నుంచి పులివెందులకు వస్తుండగా ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో 25 మంది ప్రయాణికులకు గాయాలయ్యాయి. క్షతగాత్రులను పులివెందుల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కదిరి నుంచి బయల్దేరిన ఆర్టీసీ బస్సు.. పులివెందుల సమీపంలోని డంపింగ్‌యార్డు వద్దకు రాగానే ఎదురుగా వస్తున్న వాహనాలను తప్పించే క్రమంలో డ్రైవర్ బ్రేకులు వేశారు. దీంతో బస్సు స్కిడ్ అయి చెట్లను తాకుతూ పక్కనే ఉన్న లోయలో పడిపోయింది. క్షతగాత్రులను తెదేపా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్ పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచించారు.

# వైకాపాకు మరో భారీ షాక్

### మహిళా నేత వాసిరెడ్డి పద్మ రాజీనామా.. జగన్ నియంతృత్వంపై ఘాటు విమర్శలు



**విజయవాడ,(క్రైమ్ మిర్రర్):** వైసిపికి మరో షాక్ తగిలింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత పలువురు నాయకులు జగన్ కు గుడ్ బై చెబుతూ పార్టీని విడుతున్నారు. ఇప్పటికే పలువురు నాయకులు పార్టీకి రాజీనామా చేశారు. తాజాగా ఆ పార్టీ మహిళా నేత వాసిరెడ్డి పద్మ కూడా రాజీనామా చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ నుంచి ఆమె టికెట్ ఆశించారు. జగన్ మాత్రం ఆమెకు టికెట్ ఇవ్వలేదు. దీంతో కొంతకాలంగా పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న వాసిరెడ్డి పద్మ.. బుధవారం పార్టీకి రాజీనామా చేశారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను జగన్ కు పంపారు. ఇందులో జగన్ విధానాలను తీవ్రంగా విమర్శించారు. గుడ్ బుక్ పేరుతో మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కార్యకర్తల కోసం గుడ్ బుక్ కాదు..గుండె బుక్ కావాలన్నారు. జగన్‌వి అప్రజాస్వామిక పద్ధతులు, నియంతృత్వ ధోరణి, సమాజం పట్ల, పాలనలో, పార్టీని నడపడంలో జగన్ బాధ్యతగాలేరని వాసిరెడ్డి పద్మ విమర్శలు చేశారు. వైకాపా పాలనలో మాజీ సీఎం జగన్ ప్రజలను అన్నివిధాలుగా మోసం చేశారు. ప్రభుత్వ మద్యం పేరిట పేద ప్రజలను దోచుకున్నారు. ఐదేళ్ల పాలనలో ఎప్పుడూ ప్రజా సమస్యలను పట్టించుకోలేదు. వైకాపాలో మహిళలకు ఎలాంటి ప్రాధాన్యత లేదు. ఎన్నో అవమానాలు ఎదురైనా క్రమశిక్షణ కలిగిన నేతగా పార్టీ కోసం పనిచేశాను. మహిళలపై జరుగుతున్న దాడులను వైకాపా రాజకీయంగా వాడుకోవడం బాధాకరం. గత ప్రభుత్వం హయాంలోనూ అనేక దాడులు జరిగాయి. సీఎం హోదాలో జగన్ ఎప్పుడూ బాధితులను పరామర్శించలేదు. మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలు, దాడులను ఆయన దృష్టికి తీసుకెళ్లినా కనీస చర్యలు తీసుకోలేదు. పార్టీని నడిపించడంలో, పాలనలో జగన్‌కు బాధ్యత లేదు. నియంతృత్వ ధోరణిని ప్రజలు మెచ్చుకోరని ఎన్నికల తీర్పు స్పష్టం చేసింది. జగన్ 'గుడ్ బుక్' పేరుతో మరోసారి మోసానికి సిద్ధమయ్యారు. నాయకులు, కార్యకర్తల కోసం ఉండాల్సింది 'గుడ్ బుక్' కాదు 'గుండె బుక్' అని వాసిరెడ్డి పద్మ పేర్కొన్నారు.కాగా, వైసీపీ హయాంలో మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా ఆమె బాధ్యతలు నిర్వహించారు.

## అధికారంలో ఉండగా బాధితులు కానరాలేదా

- ఏనాడైనా ఎవరినూనా పరామర్శించావా
- జగన్ గుంటూరు పర్యటనలపై ఆలపాటి విమర్శలు
- జగన్ శవ రాజకీయాలు మానాలన్న గల్లా మాధవి



**గుంటూరు,(క్రైమ్ మిర్రర్):** ముఖ్యమంత్రిగా ఉండగా జగన్ ఏనాడైనా పరామర్శలకు వెళ్లారా అంటూ మాజీ మంత్రి ఆలపాటి రాజా ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ గుంటూరు పర్యటనపై ఆలపాటి బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. తాడేపల్లి ప్యాలెస్ పక్కనే జరిగిన అత్యాచారం పై కనీసం నోరు మెదపలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చాక నీ బాబాయి హత్య గురించి నోరు విప్పలేదు. నేరపూరిత ఆలోచనలతో కూడిన పాలన జగన్ ఐదేళ్లు చేశారు. దళితులు, మైనార్టీలు, బీసీలు హత్యకు గురైనప్పుడు ఎప్పుడైనా జగన్ పరామర్శించారా. పరామర్శల పేరుతో రాజకీయంగా మాపై బురజ జల్లుతున్నారని అంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వరద బాధితులకు జగన్ ప్రకటించిన రూ.కోటి సాయం ఎక్కడ ఇచ్చారని ప్రశ్నించారు. మరి ఇప్పుడైనా ప్రకటించిన రూ.10 లక్షల సాయం జగన్ ఇస్తారా అంటూ నిలదీశారు. సహనపై దాడి చేసిన నవీన్ తల్లి తమ కుటుంబం వైసీపీలో ఉందని చెప్పిందన్నారు. కానీ జగన్ మాత్రం నిందితుడిని టీడీపీ వ్యక్తి అని అసత్యాలు చెప్పారన్నారు. ఎవరితోనో ఫొటోలు దిగితే తమ పార్టీ వాళ్లు అయిపోతారా అంటూ మండిపడ్డారు. రౌడీయుజాన్ని, అరాచకాలు, మహిళలపై దాడులకు పాల్పడిన వారిని క్షమించమమని అన్నారు. జగన్మోహన్ రెడ్డి జులుం ప్రదర్శించా లని చూస్తే కుదరదంటూ మాజీ మంత్రి ఆలపాటి రాజా స్పష్టం చేశారు. వైఎస్ జగన్‌పై ఎమ్మెల్యే గల్లా మాధవి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నాలుగు నెలలకే కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్కడ శవం దొరికితే అక్కడకు వెళ్లి ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. పిచ్చోడు చేతిలో రాయి ఉన్నట్లు కూటమి ప్రభుత్వంపై విమర్శిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలు, ఆడపిల్లల భద్రత విషయంలో చిత్తశుద్ధితో పని చేస్తోందని వెల్లడించారు. హోంమంత్రి నేరుగా వెళ్లి బాధితులను పరామర్శించి పరిహారం అందిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వంపై బురద జల్లటం కోసమే మీతో పాటు మీ పార్టీ నేతలు పని చేస్తున్నారు. 11 మంది ఎమ్మెల్యేలు గెలిచిన చోట ఏం చేస్తున్నారో చెప్పాలి. దేవుడు పై నుంచి చూస్తున్నారని జగన్ అంటారు... భగవంతుడు చూశారు కాబట్టే మీకు 11 సీట్లు ఇచ్చారని అన్నారు. ముఖ్యమంత్రిగా పని చేసిన వ్యక్తి ఇలా శవాల చుట్టూ రాజకీయం చేయటం హాస్యాస్పదమన్నారు. జగన్ ఈసారి శవ రాజకీయాలు చేస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే గల్లా మాధవి హెచ్చరించారు.

## కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మే ప్రయత్నం

### జగన్ రెడ్డి పాలనలో మహిళలపై విపరీత దాడులు.. మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా

**అమరావతి,(క్రైమ్ మిర్రర్):** ఎన్నికల్లో ఘరోపరాజయంతో పరాభవంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి గుడ్డెద్దు చేలో పడ్డట్టుగా వ్యవహరిస్తున్నారంటూ మంత్రి అనగాని సత్యప్రసాద్ ఎద్దేవా చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంపై విషం చిమ్మాలనే ప్రయత్నంలో నోటి కొచ్చిందల్లా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. జగన్ రెడ్డి పాలనలో మహిళలపై జరిగినన్ని దాడులు ఇంకెప్పుడైనా జరిగాయా అని ప్రశ్నించారు. ఐదేళ్లలో 2 లక్షలకు పైగా కేసులు నమోదైతే.. వాటిని నిరోధించేందుకు అసలు చర్యలు తీసుకున్నారా అని నిలదీశారు. తన ఇంటి పక్కనే దళిత యువతిపై గ్యాంగ్ రేప్ జరిగితే నిందితుడు వెంకటరెడ్డిని ఐదేళ్ల పాటు అరెస్ట్ చేయకుండా చోద్యం చూసిన జగన్.. శాంతిభద్రతల గురించి మాట్లాడుతుంటే సిగ్గేస్తుందంటూ వ్యాఖ్యలు చేశారు. తన నియోజకవర్గంలోనే దళిత మహిళ నాగమ్మపై ఆత్యాచారం జరిగితే జగన్ రెడ్డి కనీసం పట్టించుకున్నారా అని మండిపడ్డారు. జగన్ రెడ్డి తన పాలనలో యువతను గంజాయి, డ్రగ్స్, నాసిరకం మద్యానికి అలవాటు చేసి వారిని పెడదారి పట్టించారని విమర్శించారు. ఆ ప్రభావంతోనే సైకోలుగా మారిన మగాళ్లు మహిళలపై దాడులు కొనసాగిస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం నేరాలను ఉక్కుపాదంతో అణిచివేస్తోందని స్పష్టం చేశారు.



## సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ఎక్స్ అణచివేత కుట్రలు

### ఎన్నికల ముందు కమలాహారిస్ బృందంపై దుమారం

**న్యూయార్క్,(క్రైమ్ మిర్రర్):** సోషల్ మీడియా దిగ్గజ ప్లాట్ ఫాం 'ఎక్స్'ను అణచివేయడానికి డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి కమలా హారిస్ బృందం కుట్ర పన్నుతోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కమలా హారిస్ బృందంలో ఇంగ్లాండ్‌కు చెందిన పొలిటికల్ ఆపరేటివ్ మోర్గాన్ మెక్ స్వీనీ ప్రముఖ పాత్ర పోషిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే, మోర్గాన్ మెక్ స్వీనీ 'సెంటర్ ఫర్ కౌంటరింగ్ డిజిటల్ హేట్' అనే సంస్థను నడిపిస్తున్నారు. ఇంగ్లాండ్ ప్రధాని స్టార్మర్ కు చెందిన లేబర్ పార్టీతో ఆ కంపెనీకు సత్సంబంధాలు ఉన్నాయి. అయితే తాజాగా సీసీడీహెచ్ సంస్థకు సంబంధించిన కొన్ని పత్రాలను ది డిస్‌ఇన్ఫర్మేషన్ క్రానికల్ అనే సంస్థ బయటపెట్టింది. 2024లో రూపొందించిన డాక్యుమెంట్లలో ఎలాన్ మస్క్ ఆధ్వర్యంలోని ఎక్స్ ను అణచివేయడం ఎలా అనే దానిపై స్పష్టంగా పేర్కొంది. 'కిల్ మస్క్స్ ట్విటర్' పేరుతో ఇది ఉంది. ఎక్స్‌ను ఆర్థికంగా దెబ్బతీయడం, ప్రకటనలు ఇచ్చేవారిని భయపెట్టడం వంటి సంచలన విషయాలు ఉన్నాయి. కమలా బృందం చేస్తున్న పనిపై ఎలాన్ మస్క్ స్పందిస్తూ.. ఈ ఘటన అమెరికాలో క్రిమినల్ చట్టాలను ఉల్లంఘిస్తూ ఎన్నికల్లో జోక్యం చేసుకొనేలా ఉందని, సీసీడీహెచ్ దాని దాతలపై పోరాడతామని చెప్పారు. రిపబ్లికన్ల తరఫున అధ్యక్ష అభ్యర్థిగా బరిలో నిలిచిన డొనాల్డ్ ట్రంప్‌పై కాల్పుల తర్వాత ఎలాన్ మస్క్ ఆయనకు అండగా నిలిచిన విషయం తెలిసిందే. ట్రంప్‌ను ఉద్దేశించి మస్క్ ఓ కార్యక్రమంలో కూడా ప్రసంగించారు. పని ఒత్తిడి, అధిక పని గంటలతో శారీరకంగా, మానసికంగా కుంగిపోయి ఉద్యోగులు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. ఇలాంటి సమయంలో వారానికి 100 గంటలు పని చేస్తేనే వేగంగా విజయాన్ని పొందొచ్చని ఎలాన్ మస్క్ అభిప్రాయపడ్డారు. 'మీరు వారానికి 100 గంటలు పనిచేస్తే ఇతరులు 50 గంటలు పనిచేసిన దానికంటే రెట్టింపు ఫలితం సాధిస్తారు. నేను, నా సోదరుడు రాత్రుళ్లు కోడింగ్ చేసేవాళ్లం' అని తెలిపారు.

# నా ఫార్ములా అదే!

నిత్యామీనన్ ప్రతిభాపాటవాల గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కెరీర్ ఆరంభం నుంచి అభినయ ప్రధాన పాత్రల్లో మెప్పిస్తున్నది. 'తిరుచిట్రంబళం' చిత్రానికిగాను ఇటీవలే ఉత్తమ నటిగా జాతీయ పురస్కారాన్ని అందుకుంది. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సినిమాల ఎంపికలో తన ప్రాధాన్యతల గురించి వివరించింది నిత్యామీనన్. ఆమె మాట్లాడుతూ 'పాత్రల ఎంపికలో నాకు కొన్ని నిశ్చితాభిప్రాయాలున్నాయి. ముఖ్యంగా భారీ బడ్జెట్‌తో తీసే కమర్షియల్ సినిమాల్లో నటించడం అస్సలు ఇష్టం ఉండదు. వాటిలో కథానాయిక పాత్రకు అంతగా ఇంపార్టెన్స్ ఇవ్వరు. అలాంటి అవకాశాలు వస్తే సున్నితంగా తిరస్కరిస్తాను. పాత్ర నచ్చితే చిన్న సినిమా అయినా చేస్తాను. కెరీర్ ఆరంభం నుంచి ఇదే ఫార్ములా ఫాలో అవుతున్నా' అని చెప్పింది. ప్రస్తుతం నిత్యామీనన్ విజయ్ సేతుపతితో కలిసి ఓ తమిళ సినిమా చేస్తున్నది. దీనితో పాటు ధనుష్ 'ఇడ్లీకడై' సినిమాలో కథానాయికగా నటిస్తున్నది.





# కటౌట్ చూసి కొన్ని నమ్మేయాలి

ప్రస్తుతం ఉన్న సక్సెస్‌ఫుల్ నటవారసులంతా 'తండ్రులకి తగ్గ తనయులు', 'అన్నలకు తగ్గ తమ్ముళ్లు', 'తాతలకు తగ్గ మనవళ్లు'. కానీ ప్రభాస్‌ను మాత్రం వీరితో మినహాయించాలి. ఎందుకంటే.. ప్రభాస్ 'తండ్రికి తగ్గ తనయుడు' కాదు. 'తండ్రిని మించిన తనయుడు'. ఈ మాటను నిర్మొహమాటంగా, నిర్భయంగా ఢంకా బజాయించి మరీ చెప్పేయొచ్చు. స్వతహాగానే ఆయన పెదనాన్న కృష్ణంరాజు ఛాతి కాస్త వెడల్పు. ప్రభాస్ పుణ్యమా అని.. గోరంత గర్వంతో.. కొండంత ఆనందంతో అది ఇంకాస్త వెడల్పయింది. జీవించి ఉన్నంతకాలం పెదనాన్నకు కావల్సినంత పుత్రోత్సాహాన్ని ఇచ్చేసిన తనయుడు ప్రభాస్. 2004 సంక్రాంతి గుర్తుందా? ప్రభాస్ మూడో సినిమా 'వర్షం'. కాసుల వర్షమే కురిపించేసింది. 'ఛత్రపతి'లో 'ఒక్క అడుగు' అని అడిగినందుకు అభిమానులు అడుగడుగునా గుండెలలో గుడులు కట్టేశారు. ఇక 'బాహుబలి' గురించి చెప్పేదేముంది.. ప్రపంచవ్యాప్తంగా పద్దెనిమిది వందల కోట్లు. 'సలార్' 600కోట్లు. రీసెంట్ హిట్ 'కల్కి 2898 ఏడీ' వెయ్యికోట్లు. ప్రస్తుతం ప్రభాస్ సినిమా హిట్ అయితే వెయ్యికోట్లు. ఫ్లాపైతే 200కోట్లు. అసలు 'ఈశ్వర్' టైమ్‌లో ఇంతటి వైభవం ఊహించామా!? పాన్ ఇండియా స్టార్‌డమ్‌ని ప్రపంచానికి పరిచయం చేయడమంటే సామాన్యమైన విషయమా!? .. కటౌట్‌ని చూసి కొన్ని కొన్ని నమ్మేయాలి.. తప్పదు. నేడు ప్రభాస్ పుట్టినరోజు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆయన అభిమనులకు ఇదే పెద్ద పండగ.

# 'ఆర్‌ఆర్‌ఆర్'కు మించి.. మహేష్‌తో సినిమాపై రాజమౌళి ఇంట్రెస్టింగ్ కామెంట్స్..

మహేష్‌బాబుతో తెరకెక్కించబోతున్న యాక్షన్ అడ్వెంచరస్ మూవీ గురించి దర్శకుడు రాజమౌళి ఆసక్తికరమైన విషయాలను పంచుకున్నారు. ఓ అంతర్జాతీయ ఈవెంట్‌కు హాజరైన ఆయన మాట్లాడుతూ..ఈ సినిమాలో 'ఆర్‌ఆర్‌ఆర్' కంటే ఎక్కువ జంతువులు ఉంటాయని అన్నారు. 'నాకు జంతువులంటే ఇష్టం. గతంలో నేను తీసిన చాలా చిత్రాల్లో జంతువులను ఉపయోగించాను. మహేష్‌బాబుతో తీయబోతున్న సినిమాలో మాత్రం ఎక్కువ జంతువులు కనిపిస్తాయి' అని రాజమౌళి తెలిపారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన ప్రీప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. జనవరిలో సెట్స్‌మీదకు వెళ్లనుందని సమాచారం. అమెజాన్ అడవుల నేపథ్యంలో హాలీవుడ్ స్థాయి ప్రమాణాలతో రాజమౌళి ఈ సినిమాకు సన్నాహాలు చేస్తున్నారు. ఇక విజువల్ ఎఫెక్ట్స్‌పరంగా అత్యున్నత సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించబోతున్నారు. ఇందుకోసం ప్రముఖ హాలీవుడ్ సంస్థ 'ఏ స్టూడియో'తో కలిసి పని చేయబోతున్నారు. ఈ చిత్రాన్ని రెండు భాగాలుగా తెరకెక్కించబోతున్నారని తెలిసింది. కథా విస్తృతి దృష్ట్యా రెండు పార్ట్‌లు అయితేనే సినిమాకు న్యాయం చేయగలమనే ఆలోచనలో రాజమౌళి ఉన్నారని చెబుతున్నారు. ఈ చిత్రానికి 'గరుడ' అనే టైటిల్‌ను పరిశీస్తున్నట్లుగా వార్తలొస్తున్నాయి. దుర్గా ఆర్ట్స్ పతాకంపై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



# జాలర్ల జీవన చిత్రం

రమాకాంత్, అవంతిక, భానుశ్రీ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'సముద్రుడు'. నగేష్ నారదాసి దర్శకుడు. కీర్తన ప్రొడక్షన్స్ పతాకంపై బదావత్ కిషన్ నిర్మిస్తున్నారు. ఈ నెల 25న విడుదకానుంది. ఇటీవల నిర్వహించిన ప్రీరిలీజ్ వేడుకకు సీనియర్ నటుడు సుమన్, దర్శకుడు సముద్ర ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. దర్శకుడు నగేష్ నారదాసి మాట్లాడుతూ 'మత్స్యకారుల జీవితాలకు దర్పణంగా ఈ సినిమాను తెరకెక్కించాం. జాలర్లు చేపల వేటకు వెళ్లినప్పుడు పడే కష్టాలు, వారు ఎదుర్కొనే సమస్యలను ఈ సినిమాలో చూపించాను. అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ఆకట్టుకుంటుంది' అన్నారు. సుమన్, రాజ్‌ప్రేమి, రామరాజు, శ్రవణ్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సుభాష్ ఆనంద్, కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: నగేష్ నారదాసి.



# చేతన్‌కృష్ణ, హెబ్బా పటేల్‌ల ధూం ధాం ప్రేమకథ..



చేతన్‌కృష్ణ, హెబ్బా పటేల్ జంటగా నటించిన లవ్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటైర్టైనర్ 'ధూం ధాం'. సాయికిశోర్ మచ్చా దర్శకుడు. ఎం.ఎస్.రామ్‌కుమార్ నిర్మాత. నవంబర్ 8న సినిమా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో అగ్ర దర్శకుడు మారుతి మంగళవారం ఈ సినిమా టీజర్‌ని విడుదల చేసి, చిత్ర యూనిట్‌కి శుభాకాంక్షలు అందించారు. నాయకానాయికల ప్రేమకథను పరిచయం చేస్తూ టీజర్ మొదలైంది. కథానుగుణంగా ఈ సినిమా తండ్రీకొడుకుల ఎమోషనల్ బాండింగ్‌ని ఆవిష్కరించింది. హీరో చేతన్ కృష్ణ విలేజ్ యాక్షన్ సీన్స్, వెన్నెల కిశోర్ కామెడీ ట్రాక్.. ఇలా కమర్షియల్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ సాగింది. ఈ చిత్రానికి కథ, స్క్రీన్‌ప్లే: గోపీమోహన్, మాటలు: ప్రవీణ్‌వర్మ, కెమెరా: సిద్ధార్థ్ రామస్వామి, సంగీతం: గోపీసుందర్.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam